సాక్షి 24|7

వైఎస్ఆర్ జిల్లా

గురువారం 24-8-2017

ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

బ్రాంచ్ కార్యాలయం : ఏ.పి. టూరిజం హోటల్, కడప - 516001 (ఆం.ప్ర)
టెలిఫోన్ నం.: 08562-255525/35

ఇ-వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/గ్యారంటార్లకు SARFAESI చట్టం 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన కమ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (నం.54 ఆఫ్ 2002) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తి/స్థిరాస్తుల అమ్మకం. దిగువ తెలిపిన విధంగా బ్యాంకు బకాయిలు + వడ్డీ రాబట్టుకొనుటకు బహిరంగ వేలం ద్వారా సదరు చట్టంలోని రూల్స్ 8 మరియు 9 క్రింద "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అవిధంగానే" మరియు "అక్కడ ఏమున్నవో అదే పద్ధతి"పై వాటిని విక్రయించడానికి హక్కుతో మా శాఖ వద్ద గల దిగువ రుణఖాతాలలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ తెలిపిన ఆస్తులను **ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు స్వాధీనంలోకి తీసుకున్నారు. మరియు బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైన ఫలితంగా సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింది సంతకందారు సదరు ఆస్తి/ఆస్తుల అమ్మకం ద్వారా బ్యాంకు యొక్క బకాయిలను రాబట్టుకొనుటకు ప్రతిపాదించారు. అమ్మకం వెబ్‌పోర్టల్ : https://www.bankeauctions.comలో ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా క్రింది సంతకందారుచే నిర్వహించబడును.

ఇ-వేలం తేది మరియు సమయం: 26-09-2017న ఉ. 11:00 గం|| నుంచి మ. 1:00 గం|| మధ్య

క్ర. సం.	బ్రాంచ్ పేరు మరియు అకౌంట్	ఆస్తి వివరాలు & ఆస్తి యజమాని పేరు	మిగులు బకాయి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	బయానా దాఖలు ఖాతా వివరాలు	రిజర్వు ధర / బయానా / బిడ్ పెంపుదల మొత్తం	తనిఖీ తేది
1	కడప మెసర్స్ శ్రీ లక్ష్మీ నర్సింహ్మాస్వామి కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిథ్యం వహించువారు దాని పార్ట్‌నర్స్ - శ్రీ డి.రమేష్ రెడ్డి (మేనేజింగ్ పార్ట్‌నర్), శ్రీమతి డి.ఇందిర, శ్రీ డి. మధుసూదన్ రెడ్డి, శ్రీ డి.ఓబుల్ రెడ్డి, పర్వతారెడ్డిగారి పల్లి, దిన్నెపాడు, ఎల్.ఆర్.పల్లి, కడప - 516257	లాట్-I: శ్రీ డి.ఓబుల్ కొండారెడ్డి పేరున కలిగి ఉండి కడప, రాయచోటి - వేంపల్లి మెయిన్ రోడ్డు, లక్కిరెడ్డి పల్లి, సర్వే నం. 894/1 వద్ద గల గ్రౌండ్ ఫ్లోర్ 1350 చ.అ. మరియు 1వ ఫ్లోర్ 1350 చ.అ., మొత్తం 150 చ.గ., ఎ. 0.03 సెంట్ల విస్తీర్ణం కలిగి ఉండి డోర్ నం. 3/413, 3/413ఎ, 3/414 మరియు 3/414ఎ గల నివాస భవనం. (లాంఛనప్రాయ స్వాధీనత ప్రాతిపదికపై)	30-04-2017 వరకు రూ. 29,87,102/- ప్లస్ 01-05-2017 నుండి వర్తింపుతో ప్రాప్తించిన వడ్డీ మరియు ఖర్చులు	12.02.2014	13701171000045 IFSC CODE: ORBC 0101370	రూ. 22.45 లక్షలు రూ. 2.24 లక్షలు రూ. 25,000/-	18-09-2017 & 19-09-2017

ఆన్‌లైన్ టెండరు / వేలం నియమ నిబంధనలు: 1. వేలం అమ్మకం **26-09-2017న ఉ. 11.00 గం.ల నుండి మ. 1.00 గం. ల మధ్య (IST)** ప్రతిసారి 5 నిముషాల అపరిమిత పొడిగింపులతో వెబ్‌సైట్: **https://www.bankeauctions.com** ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్‌లో ఉంటుంది. **2.** తమ బిడ్లను దాఖలు చేసేముందు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనే ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కోసం బిడ్డర్లు వెబ్‌సైట్: **https://www.bankeauctions.com** (ఇ-వేలం ఏజెన్సీ వెబ్‌సైట్ మరియు బ్యాంక్ వెబ్‌సైట్ చిరునామా) చూడవలసిందిగా సూచించబడుచున్నారు. **3.** అధీకృత అధికారి పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు ఆస్తులపై తాకట్టు రుణభారాలు ఏమీలేవు. అయితే కాగోరు బిడ్డర్లు తమ బిడ్ దాఖలు చేసే ముందు వేలం వేయబడే ఆస్తుల తాకట్టు రుణభారాలు, టైటిల్ మరియు క్లెయిమ్స్/హక్కులు/బకాయిలు/ఆస్తిపై ప్రభావం చూపించే వాటికి సంబంధించి తమ స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవలెను. ఇ-వేలం ప్రకటన బ్యాంక్ యొక్క ఏదేని నిబద్ధతను లేదా ఏదేని ప్రాతినిథ్యాన్ని కల్పించదు మరియు కల్పిస్తుందని భావించరాదు. ఆస్తి బ్యాంకుకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుతం మరియు భవిష్యత్ తాకట్టు రుణభారాలన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఏవేని మూడవ పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగా బాధ్యత వహించరు. **4.** బయానాను ప్రకటనలో తెలిపిన ఖాతాలో NEFT/RTGS ద్వారా చెల్లించాలి. **5.** ఆసక్తిగల బిడ్డరు తమ బిడ్ డాక్యుమెంట్లను (బయానా (రిజర్వు ధరకు తక్కువ కాకుండా)) మరియు దిగువ తెలిపిన ప్రకారం అవసరమైన డాక్యుమెంట్లను **22-09-2017న లేదా ఆలోగా సా. 5.00 గం.ల వరకు** దాఖలు చేసి మరియు రిజిష్టరింగ్ ప్రాసెస్ (వన్ టైమ్) చేసిన తరువాత మరియు తమ స్వంత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ జనరేట్ చేసుకున్న తరువాత తగిన పరిశీలన (డాక్యుమెంట్ల) మరియు/లేదా అధీకృత అధికారి ఆమోదానికి లోబడి ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుటకు అర్హులవుతారు. కాగోరు కొనుగోలుదారు/పాటదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్లు దాఖలుకు ఆఖరి తేదీలోగా పొందవలసి ఉంటుంది. అవి I) NEFT/RTGS చలాన్ కాపీ; II) PAN కార్డు కాపీ; III) గుర్తింపు రుజువు (KYC) అంటే ఓటరు ID కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొ|| వాటి సెల్ఫ్ అటెస్టెడ్ కాపీలు, IV) చిరునామా రుజువు కాపీ. ఇవి లేనిచో బిడ్ తిరస్కరించబడుతుంది. **6.** ఆన్‌లైన్ బిడ్ల దాఖలుకు **ఆఖరు తేది 22-09-2017న సా. 5.00 గం.ల లోగా. 7.** కాగోరు బిడ్డర్లు **C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్ ఫేజ్-2, గల్ఫ్ పెట్రో కెమ్ బిల్డింగ్, నెం. 301, గుర్గావ్, హర్యానా-122015 నుంచి ఇ-వేలంపై ఆన్‌లైన్ సెక్షన్‌ను వినియోగించుకోవచ్చును. సంప్రదించు హెల్ప్‌లైన్ నంబర్లు: 0124-4302020/21/22/23/24; మొ:+91-7291981124/25/26, ఇ-మెయిల్: support@bankeauctions.com, హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ సంప్రదించు వివరాలు: బి.ఎం. గాంధీ (9700333933), ఇ-మెయిల్: telangana@c1india.com** మరియు ఆస్తికి సంబంధించిన విచారణలకోసం సంప్రదించండి. **శ్రీ సునీల్‌కుమార్, చీఫ్ మేనేజర్, మొబైల్ : 9199440180 మరియు శ్రీ వి.నాగరాజు, మేనేజర్, మొబైల్: 9000151146, ఫోన్: 08562-255525/35ను సంప్రదించండి. ఇ-మెయిల్: bm1957@obc.co.in. 8.** గెలుపొందిన బిడ్డరు యొక్క బయానా (EMD) పాక్షిక అమ్మకం ప్రతిఫలం నిమిత్తం ఉంచుకోబడుతుంది మరియు గెలుపొందని బిడ్డర్ల బయానా వాపసు చేయబడుతుంది. బయానా పై ఎటువంటి వడ్డీ ఇవ్వబడదు. గెలుపొందిన బిడ్డరు ఇప్పటికే చెల్లించిన బయానాను సర్దుబాటు చేస్తూ అమ్మకం ధరలో 25% అధీకృత అధికారిచే బిడ్ ధర అంగీకారం పొందిన వెంటనే డిపాజిట్ చేయాలి మరియు అమ్మకం ధరలో మిగిలిన మొత్తాన్ని అమ్మకం యొక్క 15వ రోజు లేదా ఆలోగా లేదా అధీకృత అధికారి విచక్షణ మేరకు వ్రాతపూర్వకంగా, స్వయంగా అంగీకరించబడిన అట్టి పొడిగించబడిన కాలంలోగా డిపాజిట్ చేయాలి. గెలుపొందిన బిడ్డరు చెల్లింపు జరపడంలో విఫలమైతే, ఆఫరు ద్వారా ఇప్పటికే డిపాజిట్ చేసిన మొత్తం స్వాధీనం చేసుకోబడుతుంది మరియు ఆస్తి తిరిగి వేలంనకు ఉంచబడుతుంది మరియు డిఫాల్ట్ అయిన రుణగ్రహీత ఆస్తి/మొత్తానికి సంబంధించి ఎటువంటి క్లెయిమ్/హక్కు కలిగి ఉండరు. **9.** కాగోరు అర్హతగల బిడ్డర్లు ఇ-వేలం తేదీకి ముందు **C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** నుంచి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను వినియోగించుకోవచ్చును. అధీకృత అధికారి/బ్యాంక్ లేదా **C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** ఏదేని ఇంటర్నెట్ నెట్‌వర్క్ సమస్య ఉంటే వారు బాధ్యులుకారు మరియు ఇ-వేలం ఈవెంట్‌లో పాల్గొనుటకు తాము సాంకేతికంగా అన్ని సౌకర్యాలు కలిగి ఉన్నామని ఆసక్తిగల బిడ్డర్లు నిశ్చయించుకోవాలి. **10.** కొనుగోలుదారు వర్తించే స్టాంప్ డ్యూటీస్/అదనపు స్టాంపు డ్యూటీ/ట్రాన్స్‌ఫర్ చార్జీలు, రుసుము మొదలైనవి మరియు ఎవరికైనా చెల్లించవలసిన చట్టపరమైన/చట్టపరంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ చార్జీలు, ఫీజు మొదలైనవి కూడా భరించాలి. **11.** వేలం ప్రొసీడింగ్స్‌లో ఏదైనా కోర్టు/ట్రిబ్యునల్/ఫోరం గ్రాంట్ స్టే ఏమైనా ఉన్న సందర్భంలో బిడ్డర్లచే డిపాజిట్ చేసిన ఏదేని మొత్తంపై ఎటువంటి వడ్డీ, వ్యయం, డ్యామేజీలు, పరిహారాలు మొ||వి బ్యాంక్ చెల్లించదని ఆసక్తిగల బిడ్డర్లకు తెలియజేయడమైనది. ఆస్తి యొక్క ఖాళీ స్వాధీనత ఇచ్చేటప్పుడు ఏదైనా జాప్యమైన కారణంగా, ఏదైనా కోర్టు/ట్రిబ్యునల్/ఫోరం యొక్క స్టే/ఏదైనా ఇతర నిలుపుదల ఉత్తర్వు కారణంగా ఆస్తి ఖాళీ స్వాధీనత ఇచ్చుటలో ఏవిధంగాను బ్యాంకు బాధ్యత వహించదు. **12.** ఏ కారణం తెలుపకుండా మరియు ముందస్తు నోటీసు లేకుండా ఏదేని బిడ్‌ను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదావేయు/రద్దుచేయు లేదా అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలను మార్పుచేయు సంపూర్ణమైన హక్కు మరియు విచక్షణ అధికారం అధీకృత అధికారికి కలదు. **13.** తదుపరి వివరాల కోసం మా వెబ్‌సైట్: **www.obcindia.co.in** ను రిఫర్ చేయండి. **14.** ప్రైవేట్ ఒప్పందం కోసం వెళ్ళే బ్యాంకు హక్కును పరిగణిస్తూ, ఇ-వేలం విఫలమైన సందర్భంలో ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఆస్తిని విక్రయించేందుకు బ్యాంకుకు హక్కు కలదు.

పైన తెలిపిన వారి రుణ బకాయిలను పూర్తిగా చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీ మరియు సమయానికి సదరు అమ్మకం నిర్వహణకు సంబంధించి పైన తెలిపిన సెక్యూర్డ్ రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు గ్యారంటార్/లు/ తనఖాపెట్టిన వ్యక్తి/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించవలెను.

ప్రదేశం : కడప, తేది: 23-08-2017

సం/-అధీకృత అధికారి, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్

WANTED

హీరో ఆథీకృత డీలర్ శ్రీ గోపాల్ ఆటో స్టోర్స్ ఆధ్వర్యములో క్రింది ప్రాంతాలలో టూ వీలర్ సబ్ డీలర్స్ కావలెను.

పెండ్లిమర్రి, బ్రహ్మంగారిమఠం, నందలూరు, చిట్వేలు, మాధవరం -I

పెట్టుబడి పెట్టగలిగి, పూర్తి సమయం కేటాయించగల వారు క్రింది నెంబర్ ను సంప్రదించగలరు. Intrest ఉన్నవారు Show Room దగ్గరకు రావలెను. CONDITIONS APPLY

7416701999, 7416601999

పెద్దకర్మ



అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ ఎందరికో ఉచితంగా వైద్య సేవలు అందించి అందరి మన్ననలు పొంది అందరి హృదయాలలో స్థిర స్థాయిగా నిలిచి చిన్న వయస్సులో మా నుండి దూరమై మాకు తీరని లోటును మిగిల్చావు నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ శోకతప్త హృదయాలతో.....

కీ||శే||డా|| వల్లెల శశిధర్ రెడ్డి

M.D.S (సర్జన్)

బ్రహ్మణపల్లె గ్రామం, గోపవరం మండలం

జననం: 31-07-1982 మరణం: 15-8-2017

నాన్న : వల్లెల సాంబశివరెడ్డి

అమ్మ : వల్లెల సూరమ్మ

అక్కలు, బావలు మరియు అల్లుళ్ళు

గమనిక : 24-08-2017 తేది గురువారం బ్రహ్మణపల్లె లోని మా స్వగృహం నందు పెద్దకర్మ కార్యక్రమం జరుగును

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ ఒకే సం||లో 10th/ ఇంటర్/ డిగ్రీ/ P.G/ డిప్లమో/B.Tech/ MBA/ MCA/ (డిస్కంటిన్యూవారే)పరీక్షలు Oct/ Nov. కడప.సంప్ర: 8985569679, 9490127924 [C-884642]

MULTI MEDIA & ANIMATION

■ ఉచిత శిక్షణ : నిరుద్యోగులకు శుభవార్త, 100000/- విలువ గల Multi Media & Anima tion Govt Quota 10అడ్మిషన్లలో ఉచితంగా చేరండి. 100% Jobs పొందండి.కడప : 8520887916 [C-860672]

■ శ్రీనివాస ITI ప్రొద్దుటూరు, ఎలక్ట్రీషియన్,సివిల్,సీట్లు, స్కాలర్‌షిప్‌కు అర్హులైన వారికి ఉచిత శిక్షణ, అడ్మిషన్లు ప్రక్రియ ముగియనున్నది.సంప్ర: 9490633112 [C-884789]

రియల్టీ సమాచారం కొరకు లాగాన్ కండి www.sakshi.com

COMPUTER EDUCATION

■ **బలిజ** (OC), **కాపు** (OC) **తెలగ** (OC) **విద్యార్థు**లకు ఉచిత కంప్యూటర్ JAVA శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం Degree, B.Tech, MBA, MCA విద్యార్థులు అర్హులు. నెలకు 5 వేల రూపాయల స్టైఫండ్ మరియు స్టడీ మెటీరియల్ OTSI, C/o ఫ్యూచర్‌టెక్, క్రిష్ణాసర్కిల్, కడప, సెల్ : 80966 57572, 90102 82701 [L-598160]

TRAINING

■ DDU-GKY **ద్వారా కడప జిల్లాలోని** గ్రామీణ నిరుద్యోగ యువతి/యువకులకు ఫార్మసీ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ కల్పించబడును. శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్, భోజన సదుపాయం కలదు. సంప్ర: Dwaith Info Tech Pvt, Ltd,శ్రీ సరస్వతి విద్యానిలయం, 7/609-9, శంకరపురం, కడప, 8500090321, 7330613155. [C-161]

Services

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

BUSINESS SERVICE



■ **మీకు మరియు మీ కుటుంబ సభ్యుల జీవితాన్ని** ఆరోగ్యంగా మరియు ఐశ్వర్యంగా మార్చుకొనే అద్భుతమైన వ్యాపార అవకాశం. DEMO తేది : 27.08.2017. బాబు : 9949915837. [C-860677]

■ ఇది నిజంగా చాలా గొప్ప అవకాశమే మీలో సంపాదించాలన్న కసి, తపన,మంచి జీవితం, కావాలనుకుంటున్న వాళ్లు మాత్రమే అర్హులు ఒక్క సారి ఆలోచించండి? మన జీవితం గురించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.Interested People Con: 9493038364 [T-852570]

■ **Data Entry New Projects Available** with Good Payout for Long Term Contract Office Setup Mandatory with 5-Min Systems. Ph: 9121775981. [HA-4269]

సాక్షి స్పోర్ట్స్ క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు

కొవ్వొత్తుల తయారి

■ శ్రీనివాస క్యాండిల్స్, మార్కాపురం కొవ్వొత్తుల తయారి కోసం అవసరమైన అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సంప్ర|| ✆ 76609 89825 [O-592896]

CHANGE OF NAME

■ బోడెద్దుల లక్ష్మి నారాయణమ్మ భర్త రామసుబ్బారెడ్డి మంగపట్నం,ముద్దనూరు మం||, పేరును బోడెద్దుల ఆదినారాయణమ్మ భర్త రామసుబ్బారెడ్డి గా మార్పు చేయబడినది. [C-860547]

HEALTH CARE



WEIGHT LOSS

■ **5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG** ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

హెల్త్

Wanted

■ Wanted teachers to teach L.K.G ,U.K.G, and 2nd classes one of the reputed school. Ph: 8328261180, 9492410654 [C-617160]

■ కడప టౌన్ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు వంట మనుషులు M/F ఆయాలు,మరియు ఇంట్లో పనిచేయుటకు పని మనిషి కావలెను. సంప్ర: 8500090321,8367400585 [C-161]

■ కడప టౌన్: యన్.జి.ఓ కాలని మసీదు షాజాది కంప్యూటర్ సెంటరులో పచేయుటకుM.S.Office, C, C++, JAVA, ORACLE, TALLY, ERP9 అనుభవం కలిగిన B.Sc/ B.Tech,IT. అర్హత కలిగిన Male టీచర్ కావలెను.9866464297,9959097594 [C-617159]

సాక్షి స్పోర్ట్స్ క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు

■ **కడప ప్రముఖ సంస్థ** యందు రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, మార్కెటింగ్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ టీచర్స్ వార్డెన్స్ సెక్యూరిటి గార్డ్ నర్సస్, టెలికాలర్స్ అకౌంటెంట్స్ కావలెను.సంప్ర:91 77472619 [C-884539]

■ **సాయిశ్రీ మల్టీస్పెషాలిటి హాస్పిటల్** నందు పనిచేయుటకు ల్యాబ్ టెక్నిషియన్, G.N.M (B.Sc నర్సింగ్) డ్యూటి డాక్టర్స్ అనుభవం గల వారు కావలెను. ప్రొద్దుటూరు. 9494641010. [C-617075]

■ **కడప, పెండ్లిమర్రి, నెల్లూరు, తిరుపతి** సమీపంలో గల ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. అర్హత: 10th, Age: 20-45, 8 గం||లు డ్యూటీ, జీతం: 8-10 వేలు, రూం + భోజనం ఫ్రీ, సెల్: 97050 94215. [L-598182]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!!

✦ కడప జిల్లా: రూ. 140/-(4 లైన్లు)
✦ అదనపు లైను: రూ. 40/-
✦ బాక్స్ నెంబర్ చార్జీలు: రూ.15/- మాత్రమే

యూనిట్ ఆఫీస్: పులివెందుల రోడ్డు, తాడిగొట్ల పంచాయతీ, సి.కె.దిన్నె మండలం, కడప.

కడప : 9705944423 9705907418 9010228222

సాక్షి 24|7

వైఎస్‌ఆర్ జిల్లా

గురువారం 24-8-2017



విద్యార్థిపై దూసుకెళ్లిన లారీ

ఒంటిమిట్ట మండలంలోని మంటపం పల్లెలో లారీ ఢీకొనడంతో మృతిచెందిన విద్యార్థి చక్రిధర్‌రెడ్డి

11లో ▶

చిట్టిచేతుల్లో మట్టిగణపతి




8,9లో ▶

మద్యం షాపుల్!

- వైన్‌షాపుల వద్ద బహిరంగంగా తాగి ఊగుతున్న మందుబాబులు
- ఆ మైకంలో విపరీతంగా దాడులు
- ఆర్టీసీ బస్సుపై దాడి చేసిన వారిని అరెస్టు చేసిన పోలీసులు
- గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న బెల్టుషాపులు
- నిబంధనలకు విరుద్ధంగా ఉదయాన్నే షాపులు తెరుస్తున్న వైనం
- మొదట్లో హడావుడి ..తరువాత పట్టించుకోని యంత్రాంగం



రైల్వేకోడూరులోని ఓ మద్యం దుకాణం వద్ద మందుబాబుల జాతర(ఫైల్)





కడప రైల్వేస్టేషన్ సమీపంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి గత శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. మందుబాబులతో కలిసి మద్యం తాగి మాటా, మాటా పెరగడంతో అక్కడున్న ఒక లావుపాటి కర్రతో మృతుడి తలపై బాదడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడని పోలీసులు భావించారు. చుట్టుపక్కల విచారించగా మృతుడు బేల్దారి పనిచేస్తుంటాడని, మద్యం తాగేందుకు స్థానిక మద్యం షాపునకు వస్తుంటాడనీ తెలిపారు.



10లో ▶



రైల్వేకోడూరు: మద్యం మత్తులో ఘర్షణపడుతున్న దృశ్యం



దాడికి గురైన బస్సు(ఫైల్)

- రైల్వేకోడూరులో వైన్‌షాపుల వద్ద ఆదివారం అయితే చాలు జాతర వాతావరణం ఉంటోంది. ఏదో విందుకు వచ్చిన వారి మాదిరిగా వరుసగా రోడ్డుపక్కనే, రోడ్డుపైన మందుబాబులు కొలువుదీరుతున్నారు. ఆ వైపు ఎవరైనా వెళ్లాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.
- గత ఆదివారం రాత్రి కడప ట్రంకురోడ్డులో వెళుతున్న ఆర్టీసీ సూపర్‌లగ్జరీ బస్సుపై ముగ్గురు మందుబాబులు మద్యం మత్తులో రాళ్లతో దాడి చేశారు. ఎదురుతిరిగిన ప్రయాణికులు, డ్రైవర్‌పై దాడికి ప్రయత్నించారు. విషయం తెలిసి అక్కడకు చేరుకున్న పోలీసులపైనా వారు తిరగబడ్డారు.
- మద్యం షాపుల వద్ద మందుబాబుల వ్యవహారం విచ్చలవిడిగా మారింది. ఎక్కడపడితే అక్కడ మద్యం తాగుతూ వీరంగం సృష్టిస్తున్నారు. రోజూ ఏదో ఒకచోట ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. మందుబాబుల ఆగడాలపై పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు కూడా నమోదవుతున్నాయి. అయినా అరికట్టే చర్యలు మాత్రం శూన్యం.

ప్రైవేట్ ల్యాబ్‌లకు పోండి!



వైద్యుల టేబుల్‌పై ప్రైవేట్ స్కానింగ్‌సెంటర్ల ప్యాడ్‌లు

- అవసరం లేకున్నా బయటకు రాస్తున్నారని రోగుల ఆవేదన
- కమీషన్ల రూపంలో వైద్యులకు కవర్లు
- దోపిడీకి గురవుతున్న పేద రోగులు
- జిల్లా ఆస్పత్రిపై నిర్లక్ష్యపు నీడలు

- చాపాడు మండలం అల్లాడుపల్లెకు చెందిన రమణమ్మ గర్భిణీ. పరీక్షలు చేయించుకోవడానికి తల్లితో కలిసి జిల్లా ఆస్పత్రికి వచ్చారు. పరిశీలించిన వైద్యులు స్కానింగ్ కోసం ప్రైవేట్ ల్యాబ్‌కు వెళ్లమని సూచించారు. ఆస్పత్రిలో స్కానింగ్ మిషన్ ఉన్నా ఎందుకు బయటకి పంపిస్తున్నారంటూ రమణమ్మ ఆవేదన వ్యక్తం చేస్తోంది.
- సంజీవనగర్‌కు చెందిన 16ఏళ్ల బాలుడికి కడుపునొప్పి రావడంతో వారంరోజుల క్రితం తల్లిదండ్రులు జిల్లా ఆస్పత్రికి వెళ్లారు. పరిశీలించిన వైద్యుడు అపెండిక్స్ ఉన్నట్టుందని, స్కానింగ్ చేయించుకొని రమ్మని బయటకు పంపారు. దీంతో బాలుడికి గాంధీరోడ్డులోని సెంటర్‌లో స్కానింగ్ చేయించగా అపెండిక్స్ లేదని నిర్ధారణ అయింది.
- ఇటీవల ఈశ్వరరెడ్డినగర్‌కు చెందిన నాగరాజు మూత్రం సరిగా రాలేదని జిల్లా ఆస్పత్రికి వచ్చాడు. పరిశీలించిన వైద్యుడు కిడ్నీలో రాళ్లు ఉన్నాయని, బయట స్కానింగ్ చేసుకొని రమ్మని పంపించాడు. అయితే స్కానింగ్ తీస్తే రిపోర్టులో రాళ్లు లేవని తేలింది. వేడి వల్ల అలా జరిగిందని రేడియాలజిస్టు తెలిపాడు. ఇలాంటి సంఘటనలు తరచూ జిల్లా ఆస్పత్రిలో చోటుచేసుకుంటున్నాయి.

10లో ▶

ఉపాధ్యాయులు, విద్యార్థులు సమయపాలన పాటించడం, మధ్యాహ్నభోజనంలో అక్రమాలు నిరోధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ఈ-హాజరు ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఇందుకు గాను కోట్ల రూపాయల వ్యయంతో బయోమెట్రిక్ యంత్రాలు అందజేసి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కానీ ప్రారంభంలోనే ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ-హాజరు అటకెక్కింది.



ఆదిలోనే మొరాయింపు



- నిరుపయోగంగా బయోమెట్రిక్ యంత్రాలు
- పాఠశాలల్లో అమలుకాని ఈ-హాజరు
- చోద్యం చూస్తున్న అధికారులు

బద్వేలు:

బద్వేలులోని ఉన్నత పాఠశాలలో దాదాపు 1,100 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ బయోమెట్రిక్ హాజరు నమోదు చేసేందుకు పది యంత్రాలను ప్రభుత్వం అందజేసింది. కానీ ఇప్పటి వరకు ఒక్కటి కూడా ఉపయోగించలేదు. ఉపాధ్యాయులు,

- మిగతా 10లో ▶

వైఎస్ఆర్ జిల్లా | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

26న హౌసింగ్ ఫర్ ఆల్ తీరుపై ధర్నా

ప్రొద్దుటూరు :

మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన పేదలకు సంబంధించి మంజూరు చేసిన హౌసింగ్ ఫర్ ఆల్ పథకం తీరును వ్యతిరేకిస్తూ ఈనెల 26న ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయం వద్ద రోడ్డుపై ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం పట్టణ పరిధిలోని పార్టీ నాయకులు, వార్డు ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సొంతింటి కలలను నెరవేర్చే ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి భూమి పూజ చేస్తోందన్నారు. ప్రజల పేదరికాన్ని ఆసరాగా చేసుకుని ప్రభుత్వం ప్రజలచేతే పెట్టుబడి పెట్టించి రియల్ వ్యాపారానికి నాంది పలికిందన్నారు. ఇళ్ల నిర్మాణం పేరుతో పేదలపై తలకు మించిన బాకీ భారాన్ని మోపుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తమ వాటాగా రూ.3లక్షలు చెల్లిస్తుండగా ఇంటిని బట్టి లబ్ధిదారులు మిగతా సొమ్మును బ్యాంకులో అప్పు తీసుకుని వడ్డీతో సహా 30 ఏళ్లపాటు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అంత వరకు లబ్దిదారులకు ఇంటిపై ఎలాంటి హక్కు ఉండదని తెలిపారు. పైపెచ్చు మంజూరైన ఇంటికి రూ.50వేలు, రూ.లక్ష ప్రకారం అడ్వాన్స్ రూపంలో వసూలు చేయడం విచిత్రంగా ఉందన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

పైసా తీసుకోకుండా ఇళ్లు ఇవ్వాలి

ప్రభుత్వం పేదల నుంచి పైసా డబ్బు తీసుకోకుండా, వారి నెత్తిన అప్పు పెట్టకుండా ఇళ్లు కట్టించి పూర్తి హక్కులతో ఇంటి రిజిస్ట్రేషన్ చేయించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ప్రభుత్వం హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో మార్పులు చేయాలని, ఈ విధానంపై పునరాలోచించాలని కోరారు. 26న ఉదయం 9.30 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే ఈ ధర్నా కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పేదల పక్షాన విధిగా హాజరుకోవాలని కోరారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు చిప్పగిరి ప్రసాద్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు షేక్షావలి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు భీమునిపల్లె నాగరాజు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి లక్కిరెడ్డి పవన్‌కుమార్‌రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి జింకా విజయలక్ష్మి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్లు రాగుల శాంతి, గోనా సరస్వతి, టప్పా గైబుసాహెబ్, శివకుమార్ యాదవ్, పోసా భాస్కర్, మండల కన్వీనర్ దేవీప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

26న మైదుకూరు డీఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా

కడప వైఎస్ఆర్ సర్కిల్ : కాశినాయన మండలం సావిశెట్టి పల్లెకు చెందిన దళితులపై దాడులు చేసిన అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న పోలీసుల తీరుకు నిరసనగా ఈ నెల 26న మైదుకూరు డీఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి తిప్పిరిపాటి సునీల్ తెలిపారు. బుధవారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెలలో పోలయ్య అనే వ్యక్తిపై దాడి జరిగి 40 రోజులైనా దోషులను ఇంతవరకు అరెస్ట్ చేయలేదన్నారు. బి.కోడూరు ఎస్ఐ దళితులపై దాడి చేసిన వారిని తన వాహనంలోనే ఎక్కించుకొని దళితులను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే వత్తాసు పలకడం దారుణమన్నారు. దళితులపై దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ డీఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.

జెడ్పీ సీఈఓగా ఆనంద్ నియామకం



కడప జెడ్పీ సీఈఓగా రానున్న ఆనంద్

కడప ఎడ్యుకేషన్ : జిల్లా పరిషత్తు సీఈఓగా కె. ఆనంద్‌ను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈయన ప్రస్తుతం కర్నూలు జిల్లా డీపీవోగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా వ్యక్తిగత పని నిమిత్తం విధులకు దీర్ఘకాలిక సెలవుపెట్టి వెళ్లినట్లు తెలిసింది. ఈయన కర్నూలు జిల్లా డీపీవోగా కేవలం 5 నెలలు మాత్రమే పని చేసినట్లు తెలిసింది. ఈయన ఐదు నెలల కిందటే పదోన్నతిపై డీపీవోగా కర్నూలుకు వచ్చినట్లు తెలిసింది. విధుల్లో చేరిన ఐదు నెలల్లోనే దీర్ఘకాలిక సెలవుపై వెళ్లినట్లు తెలిసింది. ఈయన త్వరలో కడప జెడ్పీ సీఈఓగా బాధ్యతలను చేపట్టనున్నట్లు తెలిసింది.

26న ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్‌సెల్

కడప సెవెన్‌రోడ్స్ : షెడ్యూల్ కులాలు, తెగల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 26వ తేదీన ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్ నిర్వహించనున్నట్లు డీఆర్వో నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని మీకోసం హాలులో ఉదయం 10 గంటల నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ ఎస్టీ వర్గాల వారు తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కడప అర్బన్ : కడప నగరంలోని మహిళా డిగ్రీ కళాశాలలో దాదాపు 500 మంది వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు బుధవారం సాయంత్రం పరివర్తన పేరుతో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కడప డీఎస్పీ షేక్‌మాసుంబాషా, వన్‌టౌన్ సీఐ టీవీ సత్యనారాయణ, తాలూకా ఎస్ఐ ఎన్.రాజ రాజేశ్వర్‌రెడ్డి తమ సిబ్బందితో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మట్కా మహమ్మారిని పారద్రోలే దిశగా ర్యాలీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను వరుసగా నిర్వహిస్తున్నామన్నారు. మట్కా మహమ్మారి జోలికి వెళ్లకుండా ఎలా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

బ్యాంకు ఖాతాకు ఆధార్, పాన్ నంబర్లు జతచేయాలి

కడప కార్పొరేషన్ : తమ బ్యాంకు ఖాతాకు ఆధార్, పాన్, ఫోన్ నంబర్ల పొందుపరుచుకోవాలని భారతీయ స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సందీప్ నంబియార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాతాదారులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన సేవలు అందించడానికి ఇది తోడ్పడుతుందన్నారు. ఖాతాదారులు వారం రోజుల్లోపు ఆయా నంబర్లు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.

నాగలక్ష్మీదేవికి పీహెచ్‌డీ ప్రదానం



వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయంలోని తెలుగుశాఖ పరిశోధక విద్యార్థి ఎల్. నాగలక్ష్మీదేవికి వైవీయూ డాక్టరేట్ ప్రదానం చేసింది. తెలుగు సహాయ ఆచార్యులు డా. ఎం.ఎం. వినోదిని పర్యవేక్షణలో 'ఒక దశాబ్దపు రాయలసీమ సాహిత్య విమర్శ – ఒక అధ్యయనం' అన్న అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈమెకు డాక్టరేట్ అందజేశారు. ఈమెకు డాక్టరేట్ రావడంపై అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందనలు తెలిపారు.

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 5 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ–250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి
గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

వైఎస్ఆర్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం
35.2°/27.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బొమ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3



హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కడప అర్బన్- దుర్గాప్రసాద్ : 98496 52908 అగ్రికల్చర్- ప్రభాకర్‌రెడ్డి : 97053 47653, సెవెన్ రోడ్స్- ఫణి : 91775 86087, కార్పొరేషన్- కిశోర్ : 98666 38987, కల్చరల్- పవన్ : 98855 06765, స్పోర్ట్స్- నాగరాజు: 9059851188, రూరల్- విశ్వప్రసాద్: 9705347649, ఎడ్యుకేషన్ - యల్లారెడ్డి : 8008003074 కోటిరెడ్డి సర్కిల్-జయరాజ్:9010278698, వైఎస్ఆర్ సర్కిల్- కొండయ్య : 9866930982



అధ్వానంగా బాలాజీ నగర్

- అస్తవ్యస్తంగా రోడ్లు, మురికి కాలువలు
- దోమల స్వైర విహారం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



బాలాజీ నగర్, ఎస్‌వీ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలో ఇళ్ల నుంచి రోడ్డుపైకి వస్తున్న మురుగునీరు



ఎర్రముక్కపల్లె, ఎస్‌వీ డిగ్రీ కళాశాలకు వెళ్లే దారిలోని బ్రిడ్జి వద్ద నిలిచిన మురుగు నీరు

కడప వైఎస్ఆర్ సర్కిల్ :

నగరంలోని బాలాజీ నగర్ సమస్యలు తిష్ట వేసి ఉన్నాయి. నగర కార్పొరేషన్‌లో ఉన్నప్పటికీ సమస్యలు మాత్రం కొట్టు మిటాడుతున్నాయి. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో ఉన్న సిమెంట్ రోడ్లను తవ్వి, అలానే వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా వర్షా కాలంలో తీవ్ర అసౌకర్యంగా ఉందని వాపో తున్నారు. బాలాజీ నగర్ నుంచి ఎస్వీ డిగ్రీ కళాశాలకు వెళ్లే రహదారిలో ఉన్న మురికి కాలువ నీరు రోడ్డుపై పారుతోంది. ఈ రోడ్డుపై నిత్యం ప్రజలు, విద్యార్థులు తిరుగు తుంటారు. అలాగే కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి నుంచి పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న సంధులో రోడ్లు అధ్వానం గా ఉన్నాయి. దీంతో నడవడానికి కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక వర్షపు నీరు ఎక్కడిక్కడ నిల్వతో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ప్రమాదాలకు గురవు తున్నామని వారు వాపోతున్నారు. మురికి కాలువలో పూడిక తీయకపోవడం, మురికి కాలువలు లేకపోవడం వల్ల మురుగు సాఫీగా వెళ్లడంలేదని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మురుగు నీరు నిలిచి పోతుండడంతో దోమల స్వైర విహారం చేస్తున్నాయని తెలిపారు. దీంతో విష జ్వరాల బారిన పడి ఆగచాట్లు పడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువ ల్లేక ఎస్వీ డిగ్రీ కళాశాలకు వెళ్లే రహదారిలో ఉన్న మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తోందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. తాము ఇన్ని ఆగచాట్లు పడుతున్నా.. కార్పొ రేషన్ అధికారులు నామమాత్రం చర్యలు కూడ తీసుకోవడం లేదని బాలాజీ నగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేరుకే కార్పొరేషన్ పరిధిలో ఉన్నామని అంటు న్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పదించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

వ్యర్థ పదార్థాలను రోడ్లపై వేయరాదు

కడప కార్పొరేషన్ : చెత్తాచెదారాన్ని రోడ్లు, కాలువల్లో వేయవద్దని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే వినోద్‌కుమార్ తెలిపారు. స్థానిక 28వ డివిజన్‌లో బుధవారం నగరపాలక అధికారుల బృందం పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. మురికి కాలువల్లో బైటెక్స్ స్ప్రే చేసి, కల్వర్టుల కింద ఫాగింగ్ చేశారు. నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. వారంలో ఒక రోజు డ్రై డే పాటించడం వల్ల దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని ఆయన సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అరీపుల్లా తన యుడు అబ్దుల్, శానిటరీ సూపర్‌వైజర్ భరత్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ లక్ష్మినారాయణ, మేస్త్రీలు పాల్గొన్నారు.



28వ డివిజన్‌లో ఫాగింగ్ చేయి స్తున్న నగరపాలక అధికారులు

బుడగ జంగం కాలనీలో అధికారుల పర్యటన



అధికారులకు సమస్యలు వివరిస్తున్న కాలనీ ప్రజలు

కడప కార్పొరేషన్ : నగరంలోని బుడగ జంగం కాలనీలో బుధవారం నగరపాలక అధికారులు పర్యటించారు. కొద్ది పాటి వర్షం వచ్చినా కాలనీ రోడ్లన్నీ డ్రైనేజీ నీటితో నిండిపో తున్నాయని ప్రజలు కమిషనర్‌కు వినతిపత్రం సమ ర్పించిన నేపథ్యంలో ఎంఈ చెన్నకేశవరెడ్డి, డీఈ కరీముల్లా, ఏఈ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పర్యటించారు. ఈ మేరకు అంచనాలు తయారు చేశారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి పస్తం అంజి, సీ సాయన్న, కే లక్ష్మయ్య, డీ రాముడు, మంతయ్య పాల్గొన్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాల బంద్

కడప ఎడ్యుకేషన్: ఏపీ ప్రైవేటు పాఠశాలల అసోసియే సన్ (ఆపూస్మా) పిలుపు మేరకు గురువారం చేపట్టిన పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, గౌర వాధ్యక్షుడు ఎలియాస్‌రెడ్డి, కార్యదర్శి బాలగంగయ్య, నగర అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌రెడ్డి, రమణారెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కర్నూలు నగరంలోని ఓ పాఠశాల కరస్పాండెంట్‌పై విద్యార్థి సంఘాలు చేసిన భౌతికదాడి చాలా దారుణమ న్నారు. దీనికి నిరసనగా నిర్వహించే బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.

సర్వేయర్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

కడప సెవెన్‌రోడ్స్ : కొండాపురం మండలం మునక ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సర్వేయర్ రాఘవేంద్రపై బుధవారం ఏటూరు గ్రామానికి చెందిన కే నాగేంద్రారెడ్డి, కే నాగిరెడ్డి అనే వ్యక్తులు అకారణంగా దాడి చేయడం దురదృష్టకరమని సర్వేయర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కే నాగరాజు ఒక ప్రకటనలో ఖండించారు. సర్వేయర్‌పై దాడి చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉద్యోగు లు తప్పు చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప దాడికి పాల్పడటం తగద న్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

హౌస్ సర్జన్ల సమస్యలను పరిశీలించిన ఆర్‌ఎంఓ



నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచిస్తున్న ఆర్‌ఎంఓ డాక్టర్ జంగం వెంకటశివ

కడప అర్బన్ : రిమ్స్ ఆవరణలో ఐపీకి సంబంధించిన అత్యవ సర విభాగంలో హౌస్ సర్జన్ల విశ్రాంతి గదులను, వాష్ రూము లను బుధవారం ఆర్‌ఎంఓ డాక్టర్ జంగం వెంకట శివ పరిశీలిం చారు. హౌస్ సర్జన్ల ఆందోళన సందర్భంగా వారు తమకు కనీస సౌకర్యాలు లేవని అధికారుల ముందు ఏకరువు పెట్టారు. దీనికి స్పందించిన ఆర్‌ఎంఓ వారితోపాటు వెళ్లి అక్కడ సమస్య లను పరిశీలించారు. హౌస్ సర్జన్లు, పీజీల కోసం ప్రత్యేక గదు లు, పడకలు ఏర్పాటు చేశామని, వాష్ రూములను కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సీపీడబ్ల్యూ స్కీంపై నీలినీడలు

- రూ.7.74 కోట్లు విద్యుత్ బకాయిలు
- 15 నెలలుగా వేతనాలకు నోచుకోని వాల్ ఆపరేటర్లు

పులివెందుల రూరల్:

పులివెందుల నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు ప్రధాన తాగునీటి వనరైన పార్నపల్లె సీపీడబ్ల్యూ స్కీంపై ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ స్కీం పరిధిలో పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు మండలాల్లోని 110 గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత మంచి నీరు అందించే బృహత్తర పథకం. ఈ పథకం ప్రారంభించి 20 సంవత్సరాలు గడిచిపోవడంతో తరచూ పైపులు పగిలిపోవడంతో ప్రస్తుతం 60గ్రామాలకు మాత్రమే నీరు సరఫరా అవుతోంది. గత



పార్నపల్లె వద్దనున్న సీపీడబ్ల్యూ స్కీం పంప్‌హౌస్

రెండేళ్లుగా ఈ స్కీంపై ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు. స్కీం పంప్ హౌస్ వద్ద నీటిని పంపింగ్ చేయడానికి రెండు 200 హెచ్‌పీ, రెండు 100హెచ్‌పీ సామర్థ్యం కలిగిన భారీ మోటార్లు ఏర్పాటు చేశారు. అయితే ఈ స్కీంకు సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు. ముఖ్యంగా స్కీం పరిధిలో తాగు నీరు సరఫరా చేసే వాల్ ఆపరేటర్లు దాదాపు 15 నెలలుగా వేతనాలకు నోచుకోలేదు. దీంతో వీరు గతంలో రెండు సార్లు నీటి సరఫరాను ఆపివేసి నిరసన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం స్పందించలేదు. నిరసన చేసినప్పుడు వారం, పది రోజుల్లో వేతనాలు మంజూరు చేస్తామని అధికారులు చెప్పడం పరిపాటిగా మారింది. వేతనాలు మంజూరుగాక తమ కుటుంబాలు వీధినపడే పరిస్థితులు వచ్చాయని వాల్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ.7.74 కోట్లు విద్యుత్ బకాయిలు

స్కీం వద్ద నున్న మోటార్ల వినియోగం కోసం వాడిన విద్యుత్ కోసం రూ.7.74 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఇటీవల విద్యుత్ బకాయిలు చెల్లించాలని అధికారులు పులివెందులలోని ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ కార్యాలయానికి విద్యుత్ సరఫరా కట్ చేశారు. దీంతో కార్యాలయం వారం రోజుల పాటు అంధకారంలో ఉంది. అనంతరం అధికారులు బకాయిలు త్వరలో చెల్లిస్తామని చెప్పడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ చిన్న వీరన్న వివరణ అడుగగా వాల్‌ఆపరేటర్ల వేతనాలకు సంబంధించి రూ 50 లక్షలకు బిల్లులు పంపాం. విద్యుత్ బిల్లులకు సైతం నిధులు మంజూరయ్యాయి. వాల్ ఆపరేటర్లకు పది రోజులలో వేతనాలు చెల్లించుదుకు కాంట్రాక్టర్ ఖాతాలో నిధులు జమ చేస్తామన్నారు.

రిమ్స్‌లో హౌస్ సర్జన్‌ల ఆందోళన



రిమ్స్‌లో నిరసన ర్యాలీ చేస్తున్న హౌస్ సర్జన్‌లు

కడప అర్బన్ : రిమ్స్ వైద్య కళాశాల ఆవరణంలో హౌస్ సర్జన్‌లు తమకు నాలుగు నెలలుగా స్టైఫండ్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ బుధవారం ఆందోళన చేపట్టారు. రిమ్స్ ఆవరణంలో ఓపి, ఐపి విభాగాల ముందు బైఠాయించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. కళాశాల ఆవరణంలో ర్యాలీ చేశారు. అనంతరం డైరెక్టర్ ఛాంబర్‌లోకి వచ్చి ముట్టడించారు. అధికారులు లోపలికి అనుమతించడంతో వారు వెళ్లి తమ సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు నెలలుగా ప్రభుత్వం ఇవ్వాల్సిన స్టైఫండ్‌ను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనేక మంది హౌస్ సర్జన్‌లు కనీస అవసరాలకు డబ్బులు లేకున్నా అలాగే పని చేస్తున్నారన్నారు. హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయన్నారు. మహిళా హౌస్ సర్జన్‌లు కూడా తీవ్ర కష్టాలను పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. రిమ్స్ అధికారులు ఉన్నతాధికారులతో చర్చించి ఈనెల 24 వతేదీ సాయంత్రంలోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో తర్వాత నిర్ణయం తీసుకుంటామనీ హౌస్ సర్జన్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్‌తో పాటు, ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ డాక్టర్ టి. గిరిధర్, ఆర్ఎంఓ డాక్టర్ జంగం వెంకట శివ, హౌస్ సర్జన్‌లు పాల్గొన్నారు.

గండి అంజన్నకు రూ.95లక్షల ఆదాయం

చక్రాయపేట : గండి వీరాంజనేయస్వామి దేవస్థానానికి శ్రావణమాసంలో రూ.95లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి పట్టెం గురుప్రసాద్, చైర్మన్ వడ్లకుంట రాజారావు తెలిపారు. మంగళవారం స్వామివారి హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో భాగంగా రూ.29,96,628లు ఆదాయం రాగా.. బంగారు 18.200గ్రాములు వచ్చిందని తెలిపారు. అలాగే 1.073గ్రాముల వెండి, విదేశీ నోట్లు 102కువైట్ డాలర్లు, 6 అమెరికన్ డాలర్లు వచ్చాయని వారు తెలిపారు. టిక్కెట్ల రూపంలో రూ.32,53,175లు ఆదాయం వచ్చిందని.. లడ్డూ, ప్రసాదాల వల్ల రూ.32లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. దేవస్థాన సిబ్బంది, బ్యాంక్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

దొంగనోట్లు చెలామణీ చేసే వ్యక్తులు అరెస్ట్

మైదుకూరు టౌన్ : స్థానిక బద్వేలు రోడ్డులో దొంగనోట్లు చెలామణీ చేసే ఇద్దరు వ్యక్తులను మైదుకూరు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు అరెస్ట్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లా లింగసముద్రం మండలానికి చెందిన పి.చంద్రశేఖర్ తాను చేస్తున్న వ్యాపారంలో మోసపోవడంతో డబ్బు ఎలాగైనా సంపాదించాలనే ఉద్దేశంతో నెట్‌లో నోట్ల ముద్రణ తయారీ ఎంచుకొన్నాడన్నారు. ఇందు కోసం హైదరాబాద్‌కు వెళ్లి ఆయిల్ ప్రింటింగ్ మిషన్లను తీసుకొచ్చి దొంగనోట్లను ముద్రిస్తూ వాటిని అక్కడక్కడా ఎవ్వరికీ అనుమానం రాకుండా మారుస్తున్నాడన్నారు. ప్రకాశం జిల్లా నుంచి బెంగళూరు వరకు ఒక్కో ప్రాంతంలో నోట్లను మార్చుతూ డబ్బు సంపాదించేవాడని తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం మైదుకూరు పట్టణంలో ఓ సిల్వర్ షాపులో చంద్రశేఖర్ తనతో పాటు వచ్చిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తితో కలిసి యజమానికి దొంగ నోటు ఇవ్వగా అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారిని పట్టుకొని విచారించామన్నారు. దొంగనోట్లు ముద్రించి చెలామణీ చేస్తున్నట్లు వారు ఒప్పుకున్నారని తెలిపారు. చంద్రశేఖర్ ఇంటర్‌విద్య మాత్రమే చదివినా నెట్‌లో నోట్ల ముద్రణ ఎలా చేసేది తెలుసుకున్నాడన్నారు. వారి వద్ద నుంచి రూ.5వేలు విలువ చేసే దొంగనోట్లను, రూ.2వేలు సాధారణ నోట్లతో పాటు ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

భావి భారత ఇంజినీర్లుగా ఎదగాలి



డైరెక్టర్ల చేతులమీదుగా అడ్మిషన్ అందుకుంటున్న విద్యార్థిని

వేంపల్లె : ఇడుపులపాయ, నూజివీడు ట్రిపుల్ ఐటీలలో కొత్తగా చేరిన విద్యార్థులు భావి భారత ఇంజినీర్లుగా ఎదగాలని ట్రిపుల్ ఐటీల డైరెక్టర్లు భగవన్నారాయణ, బసవరావు పేర్కొన్నారు. బుధవారం రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయ పరిధిలోని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలకు సంబంధించి సూపర్ న్యూమరీ సీట్ల కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తయ్యిందని వారు తెలిపారు. ప్రతి మండలంలో ఒక్క విద్యార్థికి ట్రిపుల్ ఐటీ సీటు కల్పించాలన్న ఉద్దేశంతో .. సీటు రాని మండలాలను గుర్తించి ఆ మండలాల నుంచి పదవ తరగతిలో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు సూపర్ న్యూమరీ కింద ట్రిపుల్ ఐటీ సీట్లను భర్తీ చేశామని తెలిపారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో 164 సీట్లు ఉండగా.. 36మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మిగిలిన 128మంది విద్యార్థులు పొందారన్నారు. అలాగే స్పోర్ట్స్ కోటాలో 5మంది విద్యార్థులు సీట్లు దక్కించుకున్నారు. అలాగే ఒంగోలు ట్రిపుల్ ఐటీకి సంబంధించి సూపర్ న్యూమరీ ద్వారా 164 సీట్లు ఉండగా.. 35మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మిగిలిన 129మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. స్పోర్ట్స్ కోటాలో మరో 5మంది విద్యార్థులకు సీట్లు ఉండగా.. నలుగురు మాత్రమే సీట్లు పొందారని తెలిపారు. మిగిలిన సీట్లకు 29న కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరిపాలనాధికారులు అమరేంద్ర కుమార్ పండ, జిలానీ, విద్యా సంరక్షణాధికారి కొండారెడ్డి, పాల్గొన్నారు.

బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి



ఎర్రగుంట్లకు చేరిన బీసీ సంఘం సంకల్పయాత్ర

ఎర్రగుంట్ల: చట్ట సభలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ జనాభాను లెక్కించి రాజ్యాంగ పరంగా గుర్తించాలని, బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ వెంటనే అమలు పరచాలని డిమాండ్‌లపై బీసీ రాజకీయ సంకల్ప యాత్రను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున తెలిపారు. బుధవారం ఎర్రగుంట్లలోని తహసీల్దార్ కార్యాలయం చేరుకుని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సామాజికంగా, విద్యాపరంగా.. రాజకీయంగా అభివృద్ధి చెందిన ఇతర కులాలను బీసీలలో చేర్చే ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని తెలిపారు. బీసీలలో రాజకీయ చైతన్యం కల్పించాలన్న సంకల్పంతోనే ఈ నెల 10వ తేదీ నుంచి బీసీ రాజకీయ సంకల్ప యాత్ర పేరు చేపడుతున్నట్లు తెలిపారు. బీసీ సంఘం రాయలసీమ అధ్యక్షులు జీకే మునెయ్య, కడప జిల్లా బీసీ ఫ్రంట్ అధ్యక్షులు జీ రామారావు, బీసీ మహాసభ మైదుకూరు కన్వీనర్ జి.నరసింహులు, స్థానిక బీసీ సంఘం నాయకులు ఎస్. నాగేశ్వరరావు, ఏ. రామమోహన్ పాల్గొన్నారు.

'వెదజల్లిన ఆణిముత్యాలు' పుస్తకావిష్కరణ

పోరుమామిళ్ల: పట్టణానికి చెందిన రచయిత అబ్దుల్‌హాఖ్ రచించిన 'వెదజల్లిన ఆణిముత్యాలు' 5 వ పుస్తక ఆవిష్కరణ బుధవారం ఫిరదౌసీ మస్జిద్ ఆవరణలో జరిగింది. అంజుమన్ కమిటీ అధ్యక్షుడు రాజీవ్‌బాషా మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో తన రచనల ద్వారా ధార్మికసేవ చేస్తున్న వారిలో అబ్దుల్‌హాఖ్ చిరపరిచితులన్నారు. నైతిక విలువలు మానవునికి ముఖ్యమని ఆయన నమ్మిన భావాలతో ఈ పుస్తకం వెలువరించారని తెలిపారు. కార్యదర్శి గౌస్‌పీర్ మాట్లాడుతూ పుస్తకంలో నిజంగానే ఆణిముత్యాలు వెదజల్లారని తెలిపారు.



పుస్తకావిష్కరణలో అంజుమన్ కమిటీ సభ్యులు

దురాక్రమణకు గురైన స్థలం పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..

రాయచోటి రూరల్ : కడప-చిత్తూరు సరిహద్దులో చిన్నమండెం మండలం కేశాపురం గ్రామంలో నూతనంగా మైనింగ్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసి, చిత్తూరు జిల్లాకు చెందిన టీడీపీ నాయకుల ఒత్తిళ్లతో చిత్తూరు జిల్లా భూభాగంగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోంది. దీంతో ఈ అంశంపై సాక్షి ఈ నెల 10వ తేదీన 'దురాక్రమణ' పేరుతో శీర్షికను ప్రచురించింది. అందుకు స్పందించిన పలువురు అధికారులు బుధవారం ఆ భూభాగాన్ని పరిశీలించేందుకు వచ్చారు. అందులో భాగంగా మైనింగ్ జిల్లా రాయల్టీ అధికారి కొండారెడ్డితో పాటు సిబ్బంది హాజరయ్యారు. వీరితో పాటు చిన్నమండెం తహసీల్దార్ మల్లికార్జున, సర్వేయర్, వీఆర్‌ఓలు అక్కడికి చేరుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన స్థల పరిశీలనలో రెవెన్యూ అధికారులు సరైన బౌండరీలను చూపకపోవడంతో మైనింగ్ అధికారులు నిరాశకు గురయ్యారు. ఈ విషయంపై రాయల్టీ అధికారి కొండారెడ్డిని సాక్షి వివరణ కోరగా... మైనింగ్ ఏర్పాటు కోసం రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించాల్సి ఉంది. అయితే ఇప్పుడు ఇచ్చిన నివేదికల్లో ఉన్న సర్వే నంబర్లు,



భూభాగాన్ని పరిశీలిస్తున్న మైనింగ్ , రెవెన్యూ అధికారులు

క్షేత్ర స్థాయిలో ఉండాల్సిన జిల్లా సరిహద్దు బౌండరీలు, మైనింగ్‌కు కేటాయించిన భూభాగానికి చెందిన బౌండరీల్లో స్పష్టత లేకపోవడంతో వెనుదిరిగి వెళుతున్నామని తెలిపారు. రెవెన్యూ అధికారులు ఎన్ఓసీ(మైనింగ్ ఏర్పాటుకు నాన్ అబ్జెక్షన్ సర్టిఫికెట్) , సరైన బౌండరీలతో భూభాగం చూపిన తరువాత మరో సారి పరిశీలిస్తామన్నారు.

పర్యాటక సంస్థలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

కడప కల్చరల్ : కడప నగరం పాత కలెక్టరేట్‌లోని జిల్లా పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 5 గంటలకు మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు సంస్థ మహిళా అధ్యక్షులు నెమలిదిన్నె నాగవేణి ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ.రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ఉం టుందని, ముఖ్య అతిథిగా అదనపు జేసీ శివారెడ్డి హాజరవుతారన్నారు. గౌరవ అతిథిగా రాష్ట్ర పర్యాటక వారసత్వ పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు సిద్దవటం సీతారామయ్య, జిల్లా పర్యాటకాభివృద్ధి సంస్థ అధ్యక్షులు సాంబశివారెడ్డి హాజరవు తారన్నారు. పర్యావరణాన్ని రక్షించడంలో తమ వంతు కర్తవ్యంగా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లాలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న బి.నారాయణ

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : జిల్లాలో శాశ్వత కరువు నివారణకు ప్రభుత్వం చర్యలు చేపటాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యు డు బి. నారాయణ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కరువు నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. పాలకుల నిర్లక్ష్యంతోనే రాయలసీమలో కరువు విలయతాండవం చేస్తోందన్నారు. సీమలో శాశ్వత కరువు నివారించాలంటే పెండింగ్‌లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులను 30 సంవత్సరాల కిందట ప్రారంభించిన నేటికీ కూడా పూర్తి చేలేదన్నారు. కరువుపై నాన్చన్న రోజులో రైతులకు మద్దతుగా అందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దస్తగిరి రెడ్డి, నాయకులు ఐఎన్ సుబ్బమ్మ, సావంత్ సుధాకర్, రామకృష్ణారెడ్డి, శ్రీనువాసులు, తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి ఆర్టీసీ పార్శిల్ సర్వీసులు ప్రారంభం

కడప అర్బన్ : ఏపీఎస్ ఆర్టీసీలో ఈనెల 27వ తేది నుంచి పార్శిల్ సేవలు సమగ్రంగా ప్రారంభమవుతాయని ఆర్టీసీ ఆర్ఎం చెంగల్‌రెడ్డి తెలిపారు. బుధవారం తమ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఎన్ఎల్ సేవలు ఆర్టీసీలో 26వ తేదీ వరకు ఉంటాయని, ఆ తర్వాత పూర్తిగా రద్దవుతాయన్నారు. 27 నుంచి ఆర్టీసీ వారే పూర్తిగా పార్శిల్ సర్వీసులను నిర్వహిస్తారన్నారు. ఇందులో పాలుపంచుకునే కార్మికునికి ప్రతి కవరుకు రూ. 10 కమీషన్‌గా ఇస్తారన్నారు. ఎవరైనా ఆసక్తిగల వారు రూ. 5 వేలు డిపాజిట్ చేసి పార్శిల్ సర్వీసు ఏజెన్సీని పొందవచ్చన్నారు. ఏఎన్ఎల్ ఏ విధంగా అయితే సేవలందించిందో అంతకుమించి తమ అధికారులు, సిబ్బంది కార్మికుల సహాయంతో పార్శిల్ సర్వీసు సేవలను అందిస్తామన్నారు.

వినాయక చవితికి ప్రత్యేక బస్సు సర్వీసులు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నామన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత డిపో మేనేజర్లను, కంట్రోలర్లను ఆశ్రయించాలని ఆయన సూచించారు.

పర్యాటక దినోత్సవం నిర్వహణ జిల్లా కోఆర్డినేటర్‌గా కోట మృత్యుంజయరావు



వైవీయూ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో నిర్వహించనున్న కార్యక్రమాలకు సమన్వయకర్తగా యోగివేమన విశ్వవిద్యాలయం లలితకళల విభాగం సహాయ ఆచార్యులు కోట మృత్యుంజయరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని సెప్టెంబర్ 6, 7 తేదీల్లో వైవీయూ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోస్టర్ పెయింటింగ్, క్విజ్, పర్యాటక రంగంకు సంబంధించిన అంశాలపై పేపర్ ప్రజెంటేషన్, జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశ పోటీలు కళాశాల స్థాయిలోను, ఇక్కడ విజేతలుగా నిలిచిన వారు తర్వాత విశ్వవిద్యాలయస్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం వైవీయూ పరిధిలో విజేతలుగా నిలిచిన వారు అనంతపురంలోని ఎస్కే యూనివర్సిటీలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్రస్థాయి విజేతలుగా నిలిచిన వారికి సెప్టెంబర్ 27న విజయవాడలో నిర్వహించే ప్రపంచ పర్యాటక దినోత్సవంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

ఆంధ్రకేసరిని స్ఫూర్తిగా తీసుకోవాలి

కలెక్టర్ బాబూరావునాయుడు





ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ

కడప సెవెన్‌రోడ్స్ :

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి ప్రకాశం పంతులును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ బాబూరావునాయుడు అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక ఏడురోడ్ల కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్త కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి జాతీయ నాయకులను స్మరించు కోవడం వల్ల స్ఫూర్తి కలుగుతుందన్నారు. నాటి తరం నాయకులు దేశ స్వాతంత్ర్యం కోసం అనేక త్యాగాలు చేశారని పేర్కొన్నారు. కాగా, నేటితరం వృద్ధులైన తల్లిదండ్రులను ఎలా వదిలించుకోవాలో చూస్తున్నారన్నారు.అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు వంటి నాయకుల త్యాగాలను స్మరించుకుంటూ వారు చూపిన మార్గంలో నడవాలన్నారు. శాసనమండలి సభ్యుడు కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆనాడు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారన్నారు. మద్రాసులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆంగ్ల పోలీసులు జనంపై తుపాకీ గురిపెట్టగా, తొలుత తనను కాల్చాలంటూ ప్రకాశం పంతులు గుండె ఎదురొడ్డిన ధీశాలి అని పేర్కొన్నారు. ఆ సంఘటన వల్లనే ఆయనను ఆంధ్రకేసరిగా పిలుస్తున్నామని పేర్కొన్నారు. తన యావదాస్తిని దేశం కోసం ధారపోసిన త్యాగధనుడని కొనియాడారు. కార్యక్రమంలో డీఆర్వో నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, డీఈఓ శైలజ, బీసీ కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ తిప్పేస్వామి, పౌరసరఫరాల అధికారి విజయరాణి, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర కేసరికి ఘన నివాళి

కడప అర్బన్ : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఏ. శ్రీనివాస రెడ్డి బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆర్ఐ చంద్రశేఖర్, ఆర్ఎస్ఐ రాముడు, డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు విస్తృతంగా నాటండి

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ దినేష్‌కుమార్





వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు (ఇన్‌సెట్) మాట్లాడుతున్న సీఎస్ దినేష్‌కుమార్

కడప సెవెన్‌రోడ్స్ : వనం-మనం కార్యక్రమం కింద జిల్లాలో విస్తృతంగా మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడును ఆదేశించారు. వనం-మనంలో కడప వెనుకబడి ఉందన్నారు. ప్రతి శనివారం మొక్కలు నాటాలన్నారు. ప్రతినెలా చివరి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏదో ఒక జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతారని, కలెక్టర్లంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నవంబరులో వర్షాలు కురిస్తే మళ్లీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టవచ్చన్నారు. కలెక్టర్ బాబూరావునాయుడు మాట్లాడుతూ జిల్లాలో 57 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఇందులో 30 లక్షల మొక్కలను నాటేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా మొక్కలు నాటుతున్నామని తెలిపారు. సెప్టెంబరు చివరి నాటికి 57 లక్షల మొక్కలను నాటిస్తామని తెలిపారు. అనంతరం చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో 13 మద్యం షాపులపై ఫిర్యాదులు వచ్చాయని, ఇందులో ఐదుమద్యం షాపుల లైసెన్సులను సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్వో నరసింహారావు, సీపీఓ తిప్పేస్వామి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలలకు పద్యార్చన పోటీలు

కడప కల్చరల్ : గిడుగురామమూర్తి పంతులు 154 జయంతి సందర్భంగా ఈనెల 29న నగరానికి చెందిన విద్యార్థులకు పద్యార్చన పోటీలు నిర్వహిస్తామని కొండూరు పిచ్చమ్మ వెంకట్రాజు స్మారక సంస్థ అధ్యక్షుడు కొండూరు జనార్ధన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కవిత, విద్య సాంస్కృతిక సేవా సంస్థ, జానమద్ది సాహితీ పీఠం, డాక్టర్ భూతపురి సుబ్రమణ్యశర్మ మెమోరియల్ ట్రస్టులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 6,7, 8 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు.

ఆధునిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

వీసీ ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి



ఒప్పంద పత్రాలను చూపుతున్న అధికారులు

వైవీయూ : ఆధునిక నైపుణ్యాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం విశ్వవిద్యాలయంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, వైవీయూ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానంతోనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. విద్యార్థులు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య కె. చంద్రయ్య మాట్లాడుతూ ఏపీ స్కిల్ అకాడమీతో ఒప్పందం ద్వారా విశ్వవిద్యాలయానికి 90 ల్యాప్ టాప్‌లు, 90 ట్యాబ్‌లు, 6 ఎల్ఈడీ టీవీలు, రెండు సోలార్ పవర్‌సిస్టం, 3 ప్రింటర్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఏపీ స్కిల్ అకాడమీ మేనేజర్ వి.సి. సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో ఏపీ స్కిల్ అకడమీ సమన్వయకర్త డా. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రతిభా అవార్డులు



ఎస్‌జీఎఫ్ బాలబాలికల విభాగంలో అవార్డు అందుకుంటున్న మున్సిపల్ హైస్కూల్ మెయిన్ వ్యాయామ ఉపాధ్యాయురాలు

కడప కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశంలో 2016–17 విద్యాసంవత్సరంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు జోన్‌ల వారీగా క్రీడా ప్రతిభా అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ బాబూరావు నాయుడు, ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, డీఈఓ శైలజ, ఏపీ వ్యాయామవిద్య తనిఖీ అధికారి జి. భానుమూర్తిరాజు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – కడప స్పోర్ట్స్



కవలకుంట్ల హైస్కూల్ పీఈటీ

పోరుమామిళ్ల హోలీరోజస్ పీఈటీ



నందిమండలం పీఈటీ

కందిమల్లాయపల్లె పీఈటీ | పీఆర్ హైస్కూల్ జమ్మలమడుగు పీఈటీ | కావేరి హైస్కూల్, ప్రొద్దుటూరు పీఈటీ | అగడూరు పీఈటీ

మంటపంపల్లి పీఈటీ

పులివెందుల రిషీ విద్యానికేతన్ పీఈటీ | కొండాపురం పీఈటీ | ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, సంజీవపురం పీఈటీ | టి. సుండుపల్లి పీఈటీ

వీరబల్లి పీఈటీ | మైదుకూరు పీఈటీ | చిట్వేలి పీఈటీ | యర్రగుంట్ల పీడీ | బయనపల్లె పీఈటీ | డీఏవీ హైస్కూల్ పీఈటీ

మట్టివినాయకా..

పర్యావరణ పరిరక్షకా..!

మిస్టర్ వీ ఆధ్వర్యంలో ఏటా మట్టి విగ్రహాల పంపిణీ

కడప ఎడ్యుకేషన్ : మట్టి గణపతిని పూజిద్దాం.. మనిషి మనుగడను కాపాడుకుందాం అంటూ ఏటా వినాయక చవితికి కడప శంకరాపురంలోని మిస్టర్ వీ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో అధినేత భాలస్కర్‌వర్మ చేతుల మీదుగా మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్నారు. గత 5 ఏళ్ల నుంచి ఈ మహాయజ్ఞానికి నడుం బిగించి న ఆయన ఏటా 1116 విగ్రహాలను ఉచి తంగా అందజేస్తూ పర్యావరణ ప్రేమికుడిగా రాణిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఈనెల 24వ తేదీ గురువారం కడప శంకరాపురంలోని మిస్టర్ వి ఇన్‌స్టిట్యూట్ వద్ద 1116 విగ్రహాలను పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి గోకవరపు శ్రీనివాస్ హాజరు కానున్నారు.



పంపిణీకి సిద్ధమైన మట్టి విగ్రహాలు

పర్యావరణాన్ని కాపాడాలనే



పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఐదేళ్ల నుంచి ఏటా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నా. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాలను వాడవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా. ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన విగ్రహాలనే వాడాలి.

– భాస్కర్‌వర్మ, మిస్టర్ వి ఇన్‌స్టిట్యూట్ అధినేత



వినాయకుడి బొమ్మలకు రంగులు అద్దుతున్న చిన్నారులు

వారంతా పాఠశాల
పండుగ సందర్భం
వల్ల ప్రయోజనం
రిణామాలను తెలు
చేశారు. అందమైన

కడప కల్చరల్ :

కడప నగరం విజయ
హకులు సంధ్య, దుర్గల ఆ
ఇంగ్లీషు మీడియం హైస్కూ
మూడు రోజులుగా మట్టి విన
హాలకు ఆకర్శణీయమైన రంగు
బిజీ అయ్యారు. ప్రిన్సిపల్ న్యా
సమీప గ్రామాల నుంచి 500 మ
సేకరించారు. తాము డ్రాయింగ్
గించే వాటర్ కలర్స్‌తోపాటు ప
లను ఆ విగ్రహాలకు అలంకరి
న్నీ చూడముచ్చటగా తయా
వారి ఆనందానికి అంతులేదు.
వారం ఉదయం నుంచి అధి
ప్రముఖులు, మధ్యతరగతి ప్ర
అందజేయనున్నారు.

మీల్ మేకర్ గణపతి





తుది దశలో శయన గణపతి బంగారు విగ్రహం (ఇన్‌సెట్) కెడిపి వంకదారి రాము

కడప కల్చరల్ : కడప నగరానికి చెందిన వంకదార రాము ఈ సంవత్సరం వినాయక చవితి కోసం ప్రత్యేకంగా శ్రీ అనంత పద్మనాభస్వామి రూపంతో శయన గణపతిగా మీల్ మేకర్లతో బంగారు గణపతిని రూపొందించారు. ఆయన తన బృందంతో ప్రతి సంవత్సరం ఓ కొత్త పద్ధతిలో గణపతిని రూపొందిస్తారు. ఈ సంవత్సరం ప్రత్యేకతగా ఎనిమిది అడుగుల ఎత్తు, 15 అడుగుల వెడల్పుతో విగ్రహాన్ని రూపొందించారు. తమ బృందంలోని గురు ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని మూడు నెలల నుంచి తయారు చేస్తున్నామన్నారు. దీనికి వంద కిలోల మీల్ మేకర్, 60 కిలోల మైదా, 140 కిలోల పేపర్, 80 కట్టల వెదురు కర్రలు అప్పగించామన్నారు. మీల్ మేకర్లకు బంగారు వాటర్ కలర్ వేయడంతో అది బంగారు విగ్రహంలాగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఆ విగ్రహం తుది మెరుగులు దిద్దుకుంటోంది. గురువారం రాత్రి విగ్రహానికి అలంకారం చేస్తామని రాము తెలిపారు. విగ్రహం ఏర్పాటు చేసే పందిరిని పూర్తిగా డూప్లికేట్ నోట్లతో అలంకరిస్తామన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోస



పీఓపీ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని మా విద్యార్థులకు చెప్పాం. మట్టి విగ్రహాలే వాడాలని ప్రజల్లో అవగాహన కల్పించేం దుకు వారు సంతోషంగా ముంద
వచ్చారు. అందుకే ఈ ప్రయత్నం
ప్రిన్సిపల్, ఆర్తీ ఇంగ్లీషు మీడియం



వినాయక విగ్రహాలు ఏర్పాటు

సింహాద్రిపురం : వినాయక చవితిని పురస్కరించుకుని వాడవాడలా విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ఆయా ఉత్సవ కమిటీలు సన్నాహాలు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు ప్రతి ఒక్కరూ కొన్ని నియమాలు పాటించాల్సి ఉంది. అవేమిటో తెలుసుకుందాం..

- వినాయక ప్రతిమలు ఏర్పాటు చేయాలంటే నిర్వాహకులు ముందుగా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులను పూరించి ఎక్కడైతే అనుమతి కోరతారో అక్కడే నిలపాలి.
- గణేష్ ప్రతిమల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, మైకు వినియోగం నిమిత్తం సంబంధిత డీఎస్పీ అనుమతి తప్పనిసరి.
- ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలు,

ప్రతిమలు ఏ
లు కూలిపో
సర్క్యూట్ ప్ర
వినియోగించ
- భక్తి భావన
డ్యాన్సులు
చేపట్టరాదు.
వ్యక్తులు సమ
- భారీ మండ
ంగ్ సదుపా
స్థలాల్లో అమ
- బలవంతంగ
లు తదితర

ట్టి చేతుల్లో ట్టి గణపతి

నేడు పంపిణీకి ఏర్పాట్లు



...ం విద్యార్థులు. వినాయక చవితి పండుగంటే వారు ఎంతో ఆనందపడతారు. ...ంగా ప్రసార మాధ్యమాలు మట్టి గణపతినే వాడాలని చెబుతుండడంతో వాటి ...ఏంటని ఉపాధ్యాయులను అడిగారు. పీఓపీ విగ్రహాల వల్ల కలిగే దుష్ప ...సుకున్నారు. తమవంతుగా మట్టి గణపతులనే వాడేలా ఓ చిన్ని ప్రయత్నం ..., రంగురంగుల బొజ్జ గణపయ్యలను చూసుకుని మురిసిపోతున్నారు.

...ౌండేషన్ నిర్వా ...్వర్యంలో ఆర్తీ ...లు చిన్నారులు ...ాయకుని విగ్ర ...లు అద్దడంలో ...్సి ఆధ్వర్యంలో ...ట్టి విగ్రహాలను ...కోసం ఉపయో ...సుపు, కుంకుమ ...చారు. విగ్రహాల ...రు కావడంతో ... వాటిని గురు ...కారులు, నగర ...జలు, పేదలకు



వినాయక విగ్రహాలతో చిన్నారులు

...ం



...ుకు ... - న్యాన్సి, ...ం హైస్కూలు

మట్టి విగ్రహాలే మేలు



పండుగకు అందరూ మట్టి విగ్రహాలను వాడాలి. పర్యావరణానికి హాని కలగకుండా పండుగ నిర్వహించుకోవాలి. మట్టి విగ్రహాలు వాడడమే మన సంప్రదాయమని ఉపాధ్యాయులు చెప్పారు. - ఎం.చైతన్య, 8వ తరగతి

వాతావరణం చెడకూడదు



పలు కారణాల వల్ల వాతావరణం కలుషితమవుతోందని, పీఓపీ విగ్రహాల వల్ల కూడా పర్యావరణం పాడవుతోందని మా ఉపాధ్యాయులు, పెద్దలు చెప్పారు. అందుకే మట్టి విగ్రహాల గురించి ప్రచారం చేయనున్నాం. - ఎ.రేష్మా, 10వ తరగతి

కడపలో తొలి విఘ్న నాథుడు

కడప కల్చరల్ : కడప నగరంలో ఎన్నో దేవాలయాలు ఉన్నాయి. వాటిలో కొన్ని ప్రత్యేకించి గణపతి ఆలయాలు కూడా ఉన్నాయి. వాటిలో తొలి ఆలయం ఎక్కడుందో నగర వాసుల్లో చాలామందికి తెలియదు. శుక్రవారం వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో నగరంలో తొలి గణపతి ఆలయం, ఓ వీధికి గణపతి పేరున్న వైనం గురించి వివరాలు..

కడప నగరంలోని బెల్లమండివీధి మధ్యలోని మూడు రోడ్ల కూడలిలో వినాయకస్వామి ఆలయం ఉంది. స్థానికులే కాకుండా కడప నగరం నలుమూలల నుంచి ఈ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు విశేష సంఖ్యలో వస్తుంటారు. 1983లో స్థానిక భక్తుల ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం ప్రారంభమైంది. 1984లో ఆలయంలో స్వామి ప్రతిష్ట జరిగింది. దీంతో కడప నగరంలో తొలి వినాయకస్వామి ఆలయంగా విశిష్ట స్థానం సాధించింది.

వినాయకనగర్

నగర శివార్లలోని అల్మాస్‌పేట బ్రిడ్జి దాటిన వెంటనే వచ్చే కూడలిని వినాయక నగర్ సర్కిల్‌గా పేరుంది. ఆ ప్రాంతంలో రోడ్డు విస్తరించిన కొత్తలో తరచూ ప్రమాదాలు జరిగేవి. అక్కడ దేవుడి విగ్రహం ఏర్పాటు చేస్తే తప్ప ప్రమాదాలు తగ్గవని కొందరు భక్తులు నిర్ణయించారు. ఏ దేవుడి విగ్రహం పెట్టాలన్న సమస్య వచ్చినప్పుడు ఆది దేవుడు, విఘ్నాలు రాకుండా చూసే వినాయకుడి ఆలయం కట్టాలని నిర్ణయించుకున్నారు. ఆ వెంటనే అక్కడి డివైడర్ సర్కిల్‌లో చిన్న మందిరాన్ని ఏర్పాటు చేసి ఓ రాతి బండపై వినాయకుడి బొమ్మను చిత్రించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి ఆ సెంటర్‌ను వినాయక నగర్ సర్కిల్‌గా పేర్కొంటున్నారు.



వినాయకస్వామి ఆలయం

... చేస్తున్నారా.. అయితే ఇవి పాటించాలి..

...ర్పాటు చేసుకోవాలి. గాలి, వర్షాలకు మంటపా...కుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ షార్ట్ ...ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన వైరును ...ాలి.

...కు విరుద్ధమైన మద్యం, జూదం, రికార్డింగ్ ...దితర కార్యకలాపాలు మండప పరిసరాలలో ... రాజకీయ ప్రసంగాలకు తావు ఇవ్వరాదు.

...ూహాలను రెచ్చగొట్టేలా వ్యవహరించరాదు.

...పాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా రికార్...యం ఉన్న సీసీ కెమెరాలను, ఎంట్రీ, పార్కింగ్ ...ర్చుకోవాలి.

...ా నిధులు, చందాలు సేకరించరాదు. టపాసు ...ేలుడు వస్తువులు వినియోగించరాదు.

→ విద్యుత్ సరఫరా విషయంలో ఆ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలి.

→ మండపాల వద్ద ప్రతిమల ఏర్పాటు మొదలు నిమజ్జనం వరకు 24గంటలు సేవలందించేందుకు ముగ్గురు వలంటీర్లను నియమించుకోవాలి. మండప పరిసరాలలో ఏదైనా అవాంఛనీయ సంఘటన తలెత్తే అవకాశం ఉందని భావిస్తే వెంటనే 100 నెంబర్లకు సమాచారం అందించాలి.

→ అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తుగా నీరు, ఇసుకతో నింపిన బక్కెట్లను అందుబాటులో ఉంచుకోవాలి.

→ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బాక్స్ తరహా స్పీకర్లనే మండపాల్లో ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ సిస్టం వాడాలి. భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలి.

కలెక్టర్ గారూ.. కరుణించరూ..!

- పాఠశాలకు వెళ్లాలంటే అష్టకష్టాలు పడుతున్నాం
- గులకరాళ్ల మధ్య అగచాట్లు తప్పడం లేదు
- కలెక్టర్‌తో పాటు ఆర్‌జేడీ, డీఈఓ, గిరిజన సంక్షేమాధికారులకు విద్యార్థుల వినతి



గులకరాళ్ల మధ్య సైకిళ్లను తోసుకుంటూ వస్తున్న విద్యార్థులు

సాక్షి, కడప : *మహారాజశ్రీ గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు గారికి... పాఠశాల విద్య ఆర్‌జేడీ, డీఈఓ, గిరిజన సంక్షేమశాఖాధికారికి కడప నగర పరిధిలోని మగ్దూం సాహెబ్ కొట్టాలు (ఎంఎస్ కొట్టాలు)కు చెందిన విద్యార్థులమైన మేము నమస్కరించి రాసుకున్న విన్నపం...*

అయ్యా..! కడప నగరానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో మా గ్రామం ఉంది. ఇక్కడ 100 కుటుంబాల వారు నివసిస్తున్నారు. ఇక్కడి జనమంతా గిరిజన సామాజిక వర్గానికి చెందిన వారే. మా పెద్దలు కూలీనాలీ చేసుకుంటూ మమ్మల్ని చదివిస్తున్నారు. మా గ్రామంలో 6 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులం 18 మంది ఉన్నాము. మాకు ఇటీవల బాసట స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఉచితంగా సైకిళ్లు ఇచ్చారు. వారి పుణ్యమా అని ప్రతిరోజు దేవుని కడప జిల్లా పరిషత్ హైస్కూలుకు వెళ్లి వస్తున్నాం. మేము వెళ్లే దారిలో కొద్దిదూరం మెటల్ రోడ్డు బాగున్నా... ఆ తర్వాత అంతా గులకరాళ్లే.. సైకిళ్లు ముందుకు కదలవు. సైకిళ్లు దిగి నడుచుకుంటూ వెళ్దామంటే ఆ గులక రాళ్లలో నడవ లేక కింద పడి గాయపడుతున్నాం. అధికారులు స్పందించి కనీసం సిమెంటు రోడ్డునో, తారురోడ్డునో వేసి మేము ఇబ్బంది పడకుండా చూడాలని కోరుతున్నాం. మీరు స్పందించి మాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం.

ఇట్లు
విద్యార్థులు, మగ్దూం సాహెబ్
కొట్టాలు గ్రామం, కడప

ప్రైవేట్ ల్యాబ్‌లకు పోండి!


మహిళ చేతిలో ప్రైవేట్ ఆస్పత్రికి రాయించిన స్కానింగ్ పేపర్


జిల్లా ఆస్పత్రి నుంచి స్కానింగ్ కోసం బయటికి వెళ్లడానికి కూర్చున్న గర్భిణీ

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు ధర్మాసుపత్రిలో కమీషన్లు, మామూళ్ల పనులను చక్కబెడుతున్నాయి. ఇక్కడికి వచ్చే గర్భిణీ కేసులు గంట తిరిగే సరికే ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉంటున్నాయి. సాధారణ జబ్బులకు అవసరం లేకున్నా కొందరు వైద్యులు స్కానింగ్, ఇతర పరీక్షల కోసం రోగులను బయటికి పంపిస్తున్నారు. ఆస్పత్రిలో తరచూ మందుల కొరత ఉండటంతో రోగులు ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఆస్పత్రిలో కాన్పుకు రావాలంటే పేదలు భయపడే పరిస్థితి ఉంది. సుఖ ప్రసవానికి ఒక రేటు, సిజేరియన్ జరిగితే మరొక రేటు పెట్టుకొని కొందరు సిబ్బంది ఆస్పత్రిలో దోపిడీకి పాల్పడుతున్నారు.

అవసరం లేకున్నా స్కానింగ్ పరీక్షలు

జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రక్త పరీక్షలతో పాటు సీటీ స్కానింగ్ పరీక్షలు చేస్తారు. వైద్యులు సూచించిన కొన్ని ముఖ్యమైన వ్యాధులకు మాత్రమే స్కానింగ్ నిర్వహిస్తారు. ప్రతినెల 9వ తేదీన, అత్యవసరమైన సమయంలో గర్భిణులకు స్కానింగ్ చేస్తుంటారు. మిగతా సమయాల్లో గర్భిణీలను స్కానింగ్ పరీక్షల కోసం ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపిస్తున్నారు. దీంతో పెద్ద మొత్తంలో ఖర్చు అవుతోందని పేదలు వాపోతున్నారు. ఇంకా సర్జికల్ ఆపరేషన్‌లకు సంబంధించిన కొన్ని కేసుల్లో వైద్యులు ఎక్కువగా బయటి ల్యాబ్‌లకే బాధితులను పంపిస్తున్నట్లు ప్రజ లు చెబుతున్నారు.

నెలనెలా జిల్లా ఆస్పత్రికి కవర్లు

జిల్లా ఆస్పత్రిలోని ప్రతి వైద్యుడి టేబుల్ మీద ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్ల ప్రిస్కిప్షన్ ప్యాడ్లు ఉన్నాయి. వాటిపైనే రాసి వైద్యులు బయటికి పంపిస్తున్నారు. ఒక్కో స్కానింగ్‌పై 40శాతం వరకు కమీషన్ ఇస్తున్నట్లు స్కానింగ్ నిర్వాహకులు చెబుతున్నారు. ఈ మొత్తాన్ని ప్రతి నెలా 4, 5 తేదీల్లో కవర్లలో పెట్టి వైద్యులకు అందజేస్తున్నారనే ప్రచారం ఉంది. దీంతో జిల్లా ఆస్పత్రి నుంచి ప్రైవేట్ సీటీస్కాన్, రక్త పరీక్షలను కూడా అవసరం లేకున్నా కొందరు వైద్యులు రాస్తున్నట్లు సమాచారం.

విరేచనాల మందులు లేవంట

విరేచనాలు కావడంతో జిల్లా ఆస్పత్రికి వచ్చాను. అయితే ఆస్పత్రిలో మందులు లేవని బయట మెడికల్ షాపుల్లో తెచ్చుకోమని రాయించారు. ఇంత పెద్ద ఆస్పత్రిలో మందులు లేవని చెప్పడం ఏంటో మాకు అర్థం కాలేదు. - సురేష్, ప్రొద్దుటూరు

కడుపులో మంటగా ఆస్పత్రికి వచ్చాను



కడుపులో మంటగా వుంటే ఆస్పత్రికి వచ్చాను. చాలారోజుల నుంచి వస్తున్నా తగ్గడం లేదు. ఆస్పత్రిలో మందులు లేవని రాసి ఇచ్చారు. డబ్బు పెట్టి మెడికల్ షాపులో కొనుక్కొని పోతున్నాను. ధర్మాసుపత్రికి వచ్చినా జేబులకు చిల్లులు పడాల్సిందేనా.

- సుబ్బరాయుడు, పొట్లదుర్తి

మద్యం షాపుల్!

సాక్షి కడప:

జిల్లాలో మద్యం ఏరులై పారుతోంది. మంచినీరు దొరుకుతుందో లేదో చెప్పలేం కానీ మద్యం మాత్రం ఎక్కడపడితే అక్కడ.. ఏ సమయంలోనైనా సరే అందుబాటులో ఉంటోంది. నగరం, గ్రామం అని తేడా లేదు. మద్యం మాత్రం పుష్కలం. టార్గెట్లు పెట్టి మరీ అధికారులు మద్యం అమ్మిస్తున్నారని స్వయంగా దుకాణదారులే చెబుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఎక్కడ చూసినా మందుబాబుల హడావుడి ఎక్కువైంది. రోడ్డుపక్కన, జనావాసాల మధ్య ఉన్న వైన్ షాపుల వద్ద పండగ వాతావరణం కనిపిస్తోంది. ఎక్కడపడితే అక్కడ కూర్చుని మందుబాబులు సురాపానంలో మునిగి తేలుతున్నారు. బెల్టుషాపులు లేవని అధికారులు చెబుతున్నా.. మారుమూల గ్రామాల్లోని కొన్ని చిల్లరదుకాణాల్లో మద్యాన్ని రహస్యంగా విక్రయిస్తున్నారని తెలిసింది. ఒకరికి రెండు బాటిళ్ల అన్న నిబంధన ఎక్కడా అమలుకావడం లేదు. విచ్చలవిడిగా మద్యం దొరుకుతుండటంతో వివాదాలు, ఘర్షణలు, నేరాలు పెరిగిపోయాయి. గత నెలరోజుల్లోనే విపరీతంగా క్రైం రేటు ఎక్కువైంది.

రోడ్లపైనే సిట్టింగ్‌లు..

అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని బెల్టుషాపులన్నింటినీ రద్దుచేస్తామని చంద్రబాబు చెప్పినా.. ఈనాటికీ అది రూపుదాల్చలేదు.. అయితే మూడేళ్ల తరువాత మేల్కొన్న సర్కారు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో బెల్టుషాపులన్నీ రద్దుచేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కొత్త మద్యం పాలసీల వ్యవహారంతోపాటు బెల్టు షాపుల రద్దుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.. అనేకచోట్ల షాపుల ఏర్పాటు విషయంలోనే ప్రజా తిరుగుబాటు వచ్చినా..మందుబాబుల వీరంగాలు మాత్రం తగ్గడం లేదు.

పైగా కొంతమంది తాగుబోతులు ఏకంగా షాపుల ఎదుటనే తాగుతూ దాడులకు పాల్పడుతుండటం ఆందోళన కలిగించే పరిణామం.

తాగరా..తాగి ఊగరా..

నిబంధనల ప్రకారం వైన్‌షాపులో మందు కొనుగోలు చేసిన వ్యక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పర్మిట్ రూములోకి వెళ్లి మాత్రమే తాగాలి. కాని కొంతమంది షాపు బయటనే కూర్చుని తాగుతుండటం, రోడ్డుపైనే సిట్టింగ్‌లు ఎక్కువయ్యాయి. బహిరంగంగా మందు తాగుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు.మద్యం షాపుల వద్దనే విచ్చలవిడిగా తాగుతూ ఊగుతున్నా అడిగే అధికారులు లేకపోవడం విశేషం.

ఆ వైపు వెళ్లాలంటేనే మహిళలు వణికిపోతున్నారు. మందుషాపు ఉన్న ప్రాంతమంతా కూడా మందుబాబులతో హడావుడి ఉంటుండటంతో ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఎవరైనా స్థానికులు ఇదేంటని ప్రశ్నించడానికి సైతం జంకుతున్నారు. వైన్‌షాపుల వద్ద బయట పరిస్థితి అంతా జాతరను తలపిస్తోంది. తాగిన మత్తులో వాళ్లు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది.

60 కేసులు నమోదు చేశాం



జిల్లాలో వైన్‌షాపుల వద్ద బహిరంగంగా కూర్చొని మద్యాన్ని తాగడం చట్టరీత్యా నేరం. కేటాయించిన పర్మిట్ రూముల్లో మాత్రమే తాగాలి. అలాకాకుండా ఇష్టానుసారంగా రోడ్లపై కూర్చొని తాగితే కఠినచర్యలు తప్పవు. అందుకు సంబంధించి ఇప్పటికే బెల్ట్‌షాపులను నిరోధించాం. ఇంకా పలానాచోట ఉన్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే దాడులు చేసి కేసులు నమోదు చేస్తాం. ఇప్పటివరకు 60 బెల్ట్‌షాపుల నిర్వాహకులపై కేసు నమోదు చేశాం. కొందరు ఒకటి, రెండు బాటిళ్లు తీసుకెళ్లి అలా పది రోజులు తీసుకెళితే 20బాటిళ్లు అయిన తర్వాత అమ్ముకుంటున్నట్లు మా దృష్టికి వచ్చింది. అలా ఎవరు అమ్మినా కఠిన చర్యలు తప్పవు.

- చైతన్య మురళి, ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్

బెల్టుషాపుల జోరు

జిల్లాలో మద్యంషాపులకు తోడు బెల్టుషాపులు అక్కడక్కడా కనిపిస్తున్నాయి. రోజూ ఏదో ఒకచోట ఎక్సైజ్ అధికారులు బెల్టుషాపుల నిర్వాహకులను పట్టుకుంటునే ఉన్నారు. కానీ బెల్టుషాపులను మాత్రం పూర్తిగా అరికట్టలేకపోయారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో 3,200 వరకు ఉన్న గొలుసు దుకాణాలు ఇప్పుడు తగ్గిపోయాయి. కానీ అక్కడక్కడ రహస్యంగా నడుస్తూనే ఉన్నాయి. అధికారపార్టీ అండదండలతో గుట్టుచప్పుడు కాకుండా బెల్టుషాపులను కొందరు నడిపిస్తున్నారు. కొంతమంది స్థానిక అధికారుల సహకారంతోనే నడుస్తున్నాయనేది అందరికీ తెలిసిన సత్యం. బహిరంగ ప్రాంతాల్లో కాకుండా చడీచప్పుడు లేని ప్రాంతాలు వేదికగా షాపులను నిర్వహిస్తున్నారు. రాయచోటి పరిధిలో అయితే ఇప్పటికీ ఏకంగా కూల్‌డ్రింక్ షాపుల్లో, సాధారణ ఇళ్లలో పెట్టి మద్యం విక్రయిస్తున్నారు. పైగా అధికారుల సహకారంతోనే నడుస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

బెట్టింగ్‌ల జోరు

- నంద్యాల ఉపఎన్నికపై జోరుగా పందేలు
- జిల్లాలో రూ.కోట్లలో జరుగుతున్న వైనం
- వైఎస్‌ఆర్‌సీపీ గెలుపు అంచనాలతో వెనక్కి తగ్గుతున్న టీడీపీ
- ఎక్కడ చూసినా నంద్యాల గురించే చర్చ

సాక్షి, కడప : జిల్లాలో బెట్టింగ్‌రాయుళ్లు ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్నారు. ఒకసారి ఐపీఎల్, మరోసారి ఇండియా మ్యాచ్‌లపై బెట్టింగ్ జరుగుతుండగా.. ప్రస్తుతం నంద్యాల ఉప ఎన్నికపైనే జోరుగా బెట్టింగ్‌లు వేయిస్తున్నారు. ఊహకందని రీతిలో రాష్ట్రవ్యాప్తంగా బెట్టింగ్‌లు జరుగుతుండగా.. జిల్లాలో కూడా పెద్దఎత్తున పోటీ పడుతున్నారు. నంద్యాల ఉప ఎన్నికకు సంబంధించి 40రోజులుగా ప్రచార పర్వం జరుగుతున్న విషయం తెలిసిందే. కాగా బెట్టింగ్‌రాయుళ్లు అప్పటినుంచే భారీగా పందేలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో నంద్యాల పోలింగ్ నేపథ్యంలో ఎక్కడ చూసినా ఆసక్తికర చర్చ నడుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో బెట్టింగ్‌కు అన్ని పార్టీల వారు కాలర్ ఎగరేస్తున్నారు.

కోట్లలో బెట్టింగ్

జిల్లాలో నంద్యాల ఉపఎన్నికపై భారీగా బెట్టింగ్‌లు నడుస్తున్నాయి. ఎన్నికకు ముందు ఒక రేటు.. పోలింగ్ సరళిని బట్టి అయితే మరొక రేటు అన్నట్లు బెట్టింగ్ జరుగుతోంది. ఎక్కడచూసినా చిన్న, పెద్ద, ఉద్యోగ, కార్మిక ఇలా పార్టీల నాయకులతోపాటు ప్రతి ఒక్కరిలోనూ నంద్యాల ఉప ఎన్నిక గురించే చర్చ జరుగుతోంది. కిందిస్థాయి కార్యకర్తల నుంచి ఓ రకమైన నేతల వరకు నంద్యాల ఉపఎన్నికపై ఆరాతీసి పందేలు పెట్టేందుకు ఆసక్తిచూపుతున్నారు. ఏదీ ఏమైనా జిల్లాలో పెద్ద ఎత్తున బెట్టింగ్ వ్యవహారం కొనసాగుతోంది. ఎన్నికలకు సంబంధించి ఫలితాలు ఈనెల 28వ తేదీన వెలువడనున్నాయి.

వెనుకంజ వేస్తున్న టీడీపీ

కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికకు సంబంధించి పోలింగ్ ముందురోజు వరకు టీడీపీ గెలుపు తమదేనంటూ కాలర్ ఎగరేసినా బుధవారం మాత్రం చతికిలపడ్డారు. పోలింగ్ సరళి బట్టి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి గెలుపు తథ్యమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్న నేపథ్యంలో టీడీపీ నేతలు వెనుకంజ వేస్తున్నారు. ఎన్నిక ముందురోజు వరకు లక్షకు రూ.1.50లక్షలు ఇస్తామంటూ ఆఫర్ ఇచ్చిన టీడీపీ నేతలు ప్రస్తుతం లక్షకు లక్ష ఇచ్చేందుకు కూడా సిద్ధంగా లేకపోగా పందేలు కాయడానికి కూడా వెనుకంజ వేస్తున్నారు. ఎన్నికలలో శిల్పా మోహన్‌రెడ్డి గెలుపు దాదాపు ఖాయమైందని, ఈ నేపథ్యంలో అనవసరంగా పందేలు పెట్టి నష్టపోవడంకంటే ఊరకుండటమే మంచిదనే నిర్ణయానికి టీడీపీ నేతలు వచ్చినట్లు తెలుస్తోంది.

► మొదటిపేజీ తరువాయి

ఆదిలోనే మొరాయింపు

విద్యార్థులు హాజరు వేయలేదు.

జిల్లాలో 3,178 పాఠశాలలు ఉండగా వీటిలో 11,743 మంది ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. మొదటి విడతగా 361 పాఠశాలలో ఈ–హాజరు ప్రవేశపెట్టారు. వీటిల్లో ఉన్న 3,764 మంది ఉపాధ్యాయులు, 55,886 మంది విద్యార్థులు బయోమెట్రిక్ హాజరు వేయాలని పేర్కొన్నారు. ఇందుకుగాను మొత్తం 5,129 బయోమెట్రిక్, ఐరిష్ యంత్రాలు అవసరమవుతాయని నిర్ణయించారు. ఇప్పటి వరకు 359 ఉన్నత పాఠశాలల్లో 989 యంత్రాలను రిజిస్టర్ చేశారు. మిగిలినవి అందజేసినా వాటిని రిజిస్టర్ చేయకుండా బీరువాల్లో భద్రపరిచారు.

ఒక శాతం ఉపాధ్యాయులు కూడా బయోమెట్రిక్ యంత్రాలను ఉపయోగించడం లేదు. విద్యార్థుల ఈ–హాజరు శాతం సున్నా. జిల్లాలో ప్రతి రోజు ఐదు యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నారు. ఈ నెల 17న పరిశీలించగా 13మంది ఉపాధ్యాయులు ఈ–హాజరు వేశారు. వారిలో కొండాపురం మండలంలో ఆరుగురు, దువ్వూరులో ఐదుగురు, వీరబల్లి, చిన్నమండెం మండలాలలో ఒకరు వంతున ఈ–హాజరు నమోదు చేశారు. 18న కొండాపురంలో 11 మంది, దువ్వూరులో ఐదుగురు, వీరబల్లిలో నలుగురు, చిన్నమండెంలో ఒకరు వంతున హాజరు నమోదు చేశారు. 19న కొండాపురంలో 9 మంది , దువ్వూరులో ఇద్దరు, ఒంటిమిట్టలో ముగ్గురు, వీరబల్లిలో నలుగురు, చిన్నమండెంలో ముగ్గరు మాత్రమే బయోమెట్రిక్ హాజరు వేశారు.

పని చేయకపోవడంతోనే...

బయోమెట్రిక్ హాజరుకు ప్రభుత్వం అందజేసిన యంత్రాలు నాసిరకంగా ఉన్నాయని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల 3–జీ నెట్‌వర్క్ ఉండకపోవడంతో హాజరు వేయడం కుదరడం లేదని చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వేద్దామన్నా ఒక్కో పర్యాయం 3 నుంచి 5 నిమిషాల వరకు సమయం పడుతుందంటున్నారు. ఒక్కో యంత్రంలో వందమంది విద్యార్థులు హాజరు వేయాలని నిర్ణయించారు. నెట్‌వర్క్ సరిగా లేని సమయంలో వంద మంది నమోదు చేయాలంటే 3 నుంచి 4 గంటల సమయం పట్టవచ్చని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఒక్కో యంత్రానికి ప్రభుత్వం రూ.7వేలకు పైనే వెచ్చించిందని సమాచారం. ఈ లెక్కన రూ.లక్షల ఖర్చు చేసి అందజేసిన యంత్రాలు మూలన పడటంపై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ–హాజరు విషయమై ఆయా పాఠశాలల నుంచి ఒక్కో ఉపాధ్యాయుడిని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు.

అవగాహన లోపం..

అందని సాంకేతిక సహాయం

యంత్రాల వినియోగంలో చిన్నపాటి సాంకేతిక సమస్య వచ్చినా పరిష్కరించలేక ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు చేతులెత్తేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యుత్ సమస్య కూడా ఉండటంతో చార్జింగ్ విషయంలో ఇబ్బందులు వస్తున్నాయి. ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి వచ్చినా సమస్య పరిష్కరించడంలో చొరవ చూపడం లేదు. వీటిని సరఫరా చేసిన ఏజెన్సీ నిర్వాహకులు సహకారం అంతంతమాత్రమే. సాంకేతిక సమస్యలపై ఫిర్యాదు చేస్తే తాము ఇచ్చే సమయంలో సరిగానే ఉన్నాయని చెబుతూ తప్పించుకుంటున్నారని కొంత మంది ఉపాధ్యాయులు చెబుతున్నారు.

ప్రయత్నిస్తున్నాం:



పాఠశాలలకు పది యంత్రాలు అందజేశారు. కానీ వాటిని వినియోగించడం లేదు. నెట్‌వర్క్ సమస్య ఏర్పడటంతో ఈ–హాజరు నమోదుకు చాలా సమయం పట్టే అవకాశం ఉంది. ఉన్నతాధికారుల సూచనలతో వీటిని వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తాం.

- పుల్లయ, హెచ్‌ఎం, బద్వేలు ఉన్నత పాఠశాల

వినియోగించేలా చర్యలు తీసుకుంటాం:



పోరుమామిళ్ల మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు బయోమెట్రిక్ హాజరు యంత్రాలు అందజేశాం. ఒక పాఠశాలలో కూడా వినియోగించడం లేదు. వీటిని వినియోగించేలా చర్యలు తీసుకుని ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదు చేయిస్తాం.

-రఘురాములు, ఎంఈఓ, పోరుమామిళ్ల

తెగుళ్ల నివారణకు ట్రైకోడెర్మావిరిడి

కడప అగ్రికల్చర్ :

జిల్లాలో అక్కడక్కడ వానలు కురిశాయి. ఈ వర్షాలకు మినుము, పెసర, కొర్ర తదితర పంటలు సాగు చేసుకోవడానికి రైతులు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో సరైన పద్ధతులు పాటించాలి. రైతులు పంటలు పండించుటలో ఎంతో గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికి నాణ్యమైన దిగుబడులు పొందలేక సరైన ధరలు రాక ఎన్నో నష్టాలకు తల్లడిల్లి పోతున్నారు.

- పంటలు సాగు చేయడం ఒక ఎత్తయితే వాటిని వివిధ రకాల తెగుళ్లు, పురుగుల నుంచి రక్షించుకోవడం మరో ఎత్తు. పంటల సేద్యంలో సస్యరక్షణ చాలా కీలకం. రసాయనిక పురుగు మందులు వాడినా సరైన ఫలితాలు రాక పెట్టుబడులు, ఖర్చులు అధికమై నష్టపోతున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు తగ్గించుకోవడమే సరైన మార్గం. ఇప్పుడు పంటలను పండించుకోవడానికి అనేక రకాల సుభమైన పద్ధతులు ఉన్నాయి. ఆ కోవకు చెందిన వివిధ రకాల పంటలను ఆశించే తెగుళ్లకు విరుగుడు మందు ట్రైకోడెర్మావిరిడి అందుబాటులో ఉంటోంది.

- సేంద్రియ ఎరువుగా ఉపయోగం
- రసాయనిక ఎరువులను తగ్గించి విరిడిని ఉపయోగించాలి



విరిడిని అభివృద్ధి చేసే మిశ్రమాన్ని తయారు చేసే విధానాన్ని రైతుకు చూపుతున్న కెవికె శాస్త్రవేత్త గుర్రం రంజిత

- రైతులు పండించే వివిధ పంటలకు వేరుకుళ్లు, మాగుడు, ఎండు, పల్లాకు తెగులు, కీటకాలు ఆశించి అధిక నష్టాన్ని కలుగజేస్తుంటాయి. వీటి నివారణకు రసాయనిక మందులు వాడటం వల్ల పర్యావరణ కాలుష్యం, అధిక ఖర్చులు పెరుగుతాయి. జీవనియంత్రణ పద్ధతిలో తెగుళ్లను సమర్ధవంతగా అరికట్టడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని, వ్యవసాయశాఖ ట్రైకోడెర్మా విరిడి సిఫార్సు చేస్తోందని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గుర్రం రంజిత చెబుతున్నారు.
- ఊటుకూరులో ఉన్న జిల్లా వ్యవసాయశాఖ పరిధిలోని జీవనియంత్రణ ప్రయోగశాల (బీసీఎల్)లో పొలంబడి, చంద్రన్నరైతు క్షేత్రం, నూనెగింజల అభివృద్ధి పథకం, ఆహార భద్రత పథకం, గ్రామీణ విత్తనోత్పత్తి పథకం తదితర కార్యక్రమాలకు ఆయా మండలాల్లో 75 శాతం రాయితీపై ట్రైకోడెర్మా విరిడి అందజేస్తోంది.
- ల్యాబ్‌లో ఖరీఫ్, రబీ సీజన్‌లకు సరిపడా ట్రైకోడెర్మావిరిడి ఉత్పత్తి అవుతోంది. వ్యవసాయ పథకాల రైతులకేకాక ఇతర రైతులకు కూడా ఈ విరిడిని అందుబాటులో ఉంచారు.

ట్రైకోడెర్మావిరిడి ఉపయోగాలు...:

- విత్తనం నుంచి కాని నేల నుంచి కాని సోకే తెగుళ్లను సమర్థవంతంగా అరికట్టి, రోగ నిరోధక శక్తినిస్తుంది.
- ఇది బూజు జాతికి చెందిన మిత్ర శిలీంద్రం, మాగుడు తెగులు, ఎండు తెగుళ్ల అరికడుతుంది.
- ట్రైకోడెర్మావిరిడి అనే మిత్ర శిలీంద్ర సెల్యులేను, కై టీకేను ఎంజైములు ఉత్పత్తి చేసి పంటలపై తెగుళ్ల కలుగజేసే శిలీంద్రాలను నాశనం చేస్తుంది.
- ట్రైకోడెర్మావిరిడి పంటలకు మేలు చేయి ఒక శిలీంద్రం. మొక్కల పెరుగుదలకు దోహదపడుతుంది. నులిపురుగుల బెడదను కూడా నివారిస్తుంది. నాణ్యమైన దిగుబడులు పెంచుటలో ఉపయోగపడుతుంది.

ఉపయోగించు విధానం...విత్తనశుద్ధి.....:

- ట్రైకోడెర్మావిరిడి ఏ పంటకైనను విత్తనశుద్ధికి వాడటం చాలా అవసరం. విత్తనశుద్ధికి వాడినప్పుడు ఇది పెరిగి విత్తనంపై ఒక కవచంగా ఏర్పడి ఆశించు శిలీంద్రములను పూర్తిగా నాశనం చేయును. ఒక కిలో విత్తనానికి 10 గ్రాముల విరిడి పొడిని కలిపి విత్తాలి.
- ఒక కిలో విత్తనానికి 8 నుంచి 10 గ్రాముల పొడి మందు సరిపోతుంది. అలా కాని పక్షంలో పొడి మందును 10 మిల్లీ లీటర్ల నీటితో విత్తనశుద్ధి చేయాలి.
- ఎకరాకు 2 కిలోలు చివరి దుక్కిలో వేయాలి. ట్రైకోడెర్మా విరిడి 1 కిలో, వేప పిండి 10 కిలోలు, బాగా కుళ్లిన పశువుల ఎరువు 90 కిలోలు కలిపి మిశ్రమాన్ని తయారు చేసుకుని నీడలో ఉంచాలి. ఆ మిశ్రమంపై నీటిని చిలకరిస్తూ ఉండాలి. వారం రోజులు నీడలో ఉంచి తరువాత వేయాలి. పశువుల ఎరువుల లభ్యం కాని సమయంలో సన్నని ఇసుకతో కలిపి వాడవచ్చు.

విద్యార్థిపై దూసుకెళ్లిన లారీ

- అక్కడికక్కడే మృతి
- ఆగ్రహించిన గ్రామస్తులు.. ఆందోళన
- నందలూరు చెక్‌పోస్టు వద్ద లారీ పట్టివేత
- విద్యార్థి చక్రి కుటుంబంలో విషాధచాయలు



నందలూరు చెక్‌పోస్టు వద్ద పట్టుబడిన లారీ





విద్యార్థి చక్రి మృతితో సొమ్మసిల్లిన కుటుంబీకులు, జాతీయ రహదారిపై స్పీడ్‌బ్రేకర్ వేసేందుకు రోడ్డు తవ్వుతున్న గ్రామస్తులు

ఒంటిమిట్ట (రాజంపేట) : ఓ విద్యార్థిపైకి లారీ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఒంటిమిట్ట మండలం పోలుబుచ్చయ్య గారి పల్లెకు చెందిన చక్రిధర్‌రెడ్డి (11) మంటపంపల్లెలో ఉన్న పెన్నా స్కూలులో ఆరవ తరగతి చదువుతున్నాడు. వినాయక చవితి సెలవులు కావడంతో స్వగ్రామానికి వెళ్లేందుకు బుధవారం సాయంత్రం బస్సును ఎక్కేందుకు రోడ్డు దాటుతుండగా లారీ వచ్చి ఢీ కొంది. దీంతో అక్కడికక్కడే విద్యార్థి మృతి చెందాడు. కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. స్కూల్‌డ్రస్‌లో ఇక ఇంటికి వస్తాడనుకున్న తమ బిడ్డ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడాన్న సమాచారం జీర్ణించుకోలేక ఇంటిల్లిపాది కుప్పకూలిపోయారు.

పరారీ అయిన లారీ డ్రైవరు, క్లీనర్ ..

మంటపంపల్లె పెన్నా స్కూలు విద్యార్థి చక్రి ప్రాణాలను హరించిన లారీ (హెచ్ ఆర్ –55యు0204)ని నందలూరు చెక్ పోస్టు వద్ద పోలీసులు గుర్తించారు. పోలీసులు తనిఖీ చేస్తుండగా, లారీ డ్రైవరు, క్లీనర్ పరారు అయ్యారు. లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నేషనల్ హైవేలో స్పీడ్‌బ్రేకర్ పనులు చేపట్టిన గ్రామస్తులు..

గ్రామస్తులు నేషనల్ హైవేలో స్పీడ్‌బ్రేకరు వేసుకునేందుకు రంగంలోకి దిగారు. రోడ్డును అడ్డంగా తవ్వేసి పనులు చేపట్టారు. కాగా సంఘటన స్థలానికి ఒంటిమిట్ట సీఐ రవికుమార్, పోలీసులు చేరుకున్నారు. గ్రామస్తులతో చర్చించారు. రెండు గంటల తర్వాత ట్రాఫిక్ క్లియరెన్స్‌చేసి, విద్యార్థి మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించారు. ఒంటిమిట్ట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆగ్రహించిన గ్రామస్తులు..

కడప–రేణిగుంట జాతీయ రహదారిలోని ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె వద్ద ఇంటికి వెళుతున్న విద్యార్థి చక్రిపై లారీ దూసుకెళ్లిన సంఘటనపై గ్రామస్తులు ఆగ్రహించి ఆందోళనకు దిగారు. దీంతో నాలుగు కిలోమీటర్ల మేర నేషనల్ హైవేలో వాహనాలు బారులు తీరాయి. గతంలో ఇదే ప్రాంతంలో పలువురు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారని, అప్పట్లో అక్కడ స్పీడ్‌బ్రేకర్ వేస్తామని అధికారులు భరోసా ఇచ్చారన్నారు. అయితే స్పీడ్‌బ్రేకర్ వేయకపోవడంతో ఇప్పుడు అదే స్థలంలో విద్యార్థిని లారీ రూపంలో బలితీసుకుందని ఆగ్రహంతో ఊగిపోయారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

విషద్రావణం తాగిన మహిళ మృతి

సింహాద్రిపురం : మండలంలోని చెర్లోపల్లె గ్రామానికి చెందిన మండ్ల వరలక్ష్మి(35) అనే మహిళ ఈనెల 11వ తేదీన విష ద్రావణం తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ నేపథ్యంలో కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న వరలక్ష్మి బుధవారం ఉదయం మృతి చెందింది. ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపిన మేర వివరాలు ఇలా ఉన్నాయి. వరలక్ష్మి భర్త ఓబులేసు మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారు. దీంతో తరుచూ దంపతులు గొడవపడేవారు. భర్తలో మార్పు రాకపోవడంతో వరలక్ష్మి విష ద్రావణం తాగింది. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆటో బోల్తా ... యువకుడి మృతి



మృతి చెందిన ప్రసాద్

ఎర్రగుంట్ల: మండలంలోని కదిరివారిపల్లి గ్రామ పరిధిలో బుధవారం అదుపు తప్పి ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ ప్రసాద్(23) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని పీ వెంకటాపురం గ్రామానికి చెందిన జమాలయ్య, లక్ష్మీదేవిల కుమారుడు ప్రసాద్ ఆటో నడుపుకుంటు తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా నిలిస్తున్నాడు. ఈ తరుణంలో బుధవారం బాడుగకు కదిరివారిపల్లి గ్రామానికి వచ్చి, తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి బయలు దేరారు. ఈ సమయంలో కదిరివారిపల్లి గ్రామ సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. గాయపడిన అతన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నా పరిస్థితి విషమించి ప్రసాద్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

కువైట్‌లో శెట్టిగుంట వాసి మృతి

– కువైట్ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మృతదేహం గ్రామానికి తరలింపు



మృతదేహంవద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు

రైల్వేకోడూరు అర్బన్: రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట గ్రామానికి చెందిన సయ్యద్ అల్లాబకాష్ (37) కువైట్‌లో ఈనెల 16వ తేదీన గుండె పోటుతో మృతిచెందాడు. బుధవారం కువైట్ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాలిరెడ్డి, కోకన్వీనర్ ఇలియాస్ సహకారంతో శెట్టిగుంటకు మృతదేహాన్ని తరలించారు. మృతదేహం రాకతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వైఎస్సార్‌సీపీ జిల్లాకార్యదర్శి షేక్ మహ్మద్‌రఫీ సహకారంతో శెట్టిగుంట గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య షబానా, కుమార్తెలు సుభానా, షాలియాలు ఉన్నారు. ఒకటిన్నర సంవత్సరం క్రితం జీవనోపాధికి కువైట్‌కు వెళ్లి అప్పులు తీరకముందే మృతి చెందడంతో కుటుంబం వీధినపడింది. పలువురు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

వాహనం ఢీకొని యువకుడు మృతి

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



మృతిచెందిన మనోజ్‌కుమార్‌రెడ్డి

బద్వేలు అర్బన్ : బద్వేలు – మైదుకూరు జాతీయ రహదారిలోని నందిపల్లె బ్రిడ్జి వద్ద బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతిచెందాడు. అయితే మృతుని తండ్రికి కొంత మందితో భూ తగాదాలు ఉన్న నేపథ్యంలో మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే బి.మఠం మండలం నాగిశెట్టిపల్లెకు చెందిన పంగా మనోజ్ కుమార్‌రెడ్డి (23) కడప నుంచి ద్విచక్ర వాహనంలో సొంత గ్రామానికి వెళుతుండగా నందిపల్లె బ్రిడ్జి సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే మృతుని తండ్రి పంగా నిత్యపూజారెడ్డికి పట్టణంలో ఓ భూతగాదా విషయంలో కేసు నడుస్తోంది. ఈ క్రమంలో ఆయన తన కుమారుని మృతిపై అనుమానాలు ఉన్నట్లు కొంత మందిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భార్య హత్య కేసులో భర్త అరెస్టు

సిద్దవటం: భాకరాపేటకు చెందిన జగిలి ఆదిలక్ష్మి హత్య కేసులో ఆమె భర్త జగిలి రాజశేఖర్‌ను బుధవారం అరెస్టు చేశామని ఒంటిమిట్ట సీఐ రవికుమార్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భాకరాపేటకు చెందిన జగిలి రాజశేఖర్ హోంగార్డుగా పనిచేస్తున్నారన్నారు. రాజశేఖర్ మద్యానికి బానిసై భార్యతో గొడవకు దిగి కొట్టేవాడు. ఈ నెల 18 న భాకరాపేటలో జరిగిన వివాహానికి ఆదిలక్ష్మితో గతంలోవారి తల్లి దండ్రులు పెండ్లి చేయాలనుకున్న వ్యక్తి రావడంతో రాజశేఖర్ అతన్ని చూసి అనుమానం పెంచుకున్నాడు. 19వ తేదీ రాత్రి భార్యతో వాదనకు దిగాడు.. 20వ తేదీ తెల్లవారు జామున ఆదిలక్ష్మిని విచక్షణా రహితంగా కొట్టడంతో ఆమె చలనం లేకుండా పడిపోయింది. చుట్టుప్రక్కల వారు ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లగా.. ఆమె మృతి చెందిదని వైద్యులు నిర్ధారించారు. కాగా బుధవారం రాజశేఖర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామని సీఐ వివరించారు.

ఘనంగా టంగుటూరి జయంతి

కడప ఎడ్యుకేషన్ :

నగర శివార్లలోని రిమ్స్ వద్ద గల మౌంట్‌ఫోర్టు స్కూల్లో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ జోసెఫ్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులుకు కడపకు విడదీయరాని బంధం ఉందన్నారు. ఆయన తీపిగుర్తుగా 1976లో ఏడు రోడ్ల కూడలిలో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, కలెక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం కాంస్య విగ్రహం నెలకొల్పారని గుర్తు చేశారు. కడప నగరంలోని ఒక ప్రాంతానికి ప్రకాశం నగర్ అని కూడా నామకరణం చేశారన్నారు. అనంతరం ఆయన జీవిత చరిత్రపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.



మౌంట్‌ఫోర్టు స్కూల్లో ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్, విద్యార్థులు



విద్యార్థులకు టంగుటూరి ప్రకాశం చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

జేమ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో..

కడప నాగరాజుపేటలోని జేమ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సంచాలకులు ప్రకాశం పంతులు స్వాతంత్ర ఉద్యమాల్లో పాల్గొనడంతోపాటు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా సేవలందించారన్నారు. పాల్గొన్నారు.

రిమ్స్ పరిధిలో వ్యాసరచన పోటీలు

కడప అర్బన్ : రిమ్స్ పోలీసుస్టేషన్ పరిధిలోని సరస్వతి విద్యామందిర్‌లో బుధవారం విద్యార్థులకు పరివర్తన వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రిమ్స్ పోలీసులు పర్యవేక్షించారు. మట్కా మహమ్మారిని విద్యార్థి దశ నుంచే పారదోలేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

మట్కా జోలికి వెళ్లొద్దు

కడప అర్బన్ : మట్కా మహమ్మారి జోలికి వెళ్లొద్దని కడప డీఎస్పీ షేక్ మాసుంబాషా సూచించారు. బుధవారం రాత్రి కళాజాత బృందం ఆధ్వర్యంలో ఎర్రముక్కపల్లె సర్కిల్‌లో మట్కా మహమ్మారిని పారదోలేలా పరివర్తన నాటకాన్ని ప్రదర్శించారు. మట్కా జోలికి వెళితే కుటుంబాలు ఎలా చిన్నాభిన్నామవుతాయో చక్కగా తమ ప్రదర్శన ద్వారా కళాకారులు వివరించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ టీవీ సత్యనారాయణ ఎస్ఐ ఎస్‌కేఎం బాషా, కళాజాగృతి బృందం, ఎస్ఐ సిరాజుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరి ప్రకాశంను ఆదర్శంగా తీసుకోవాలి



విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ప్రధానోపాధ్యాయులు

చింతకొమ్మదిన్నె (కడప వైఎస్ఆర్ సర్కిల్) : టంగుటూరి ప్రకాశం పంతులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జే కొత్తపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ తెలిపారు. మండలంలోని జే కొత్తపల్లె పాఠశాలలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగశీలి అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మహతి, విజయమ్మ, రాజేశ్వరి, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రుణాల ఇంటర్వ్యూలు ప్రశాంతం

కడప కార్పొరేషన్ : ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా ఇచ్చే రుణాలకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు బుధవారం కార్పొరేషన్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ఇంటర్వ్యూలు ప్రశాంతంగా ముగిశాయి. నగరంలోని దాదాపు 50 బ్యాంకుల ప్రతినిధులు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం 1,433 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా, ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు 282 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 75 శాతం మంది మాత్రమే హాజరయ్యారు. కార్యక్రమంలో టీపీఆర్ఓ రాధిక, కమ్యూనిటీ కో–ఆర్డినేటర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో కూడిన విద్యనందించాలి



మాట్లాడుతున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చైతన్య మురళి

కడప ఎడ్యుకేషన్ : కాలానికి అనుగుణంగా నైతిక విలువలతో కూడిన విద్యనందించాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చైతన్య మురళి అధ్యాపకులకు సూచించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, ఇంటర్ ఆర్‌జేడీ సుగుణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్యమురళి మాట్లాడుతూ అభివృద్ధి చెందాలంటే విద్యావిధానం సక్రమంగా ఉండాలన్నారు. ఆర్‌జేడీ సుగుణమ్మ, డీవీఈఓ చంద్రమౌళి, ఆర్ఐఓ రవి మాట్లాడారు. ప్రిన్సిపాల్ ఏపీజే అబ్దుల్‌కలాం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, అడిషనల్ ప్రిన్సిపాల్ గుప్తా, ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రామాంజులరెడ్డి, అధ్యాపకులు వెంకటసుబ్బయ్య, నారాయణమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, నీలవేణి, శ్రీవాణి పాల్గొన్నారు.

లాభాల పంట.. బొప్పాయి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ వీరయ్య

కడప అగ్రికల్చర్ : సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే బొప్పాయి మంచి లాభాలను ఇస్తుందని కేవీకే కో– ఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య సూచించారు. ఊటుకూరులోని ప్రాంతీయ ఉద్యాన శిక్షణ సంస్థ కార్యాలయంలో బుధవారం బొప్పాయి సాగు చేపట్టే రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొప్పాయి ఉష్ణమండలం పంట అని పేర్కొన్నారు. బొప్పాయి సాగుకు సారవంతమైన ఎర్ర గరప నేలలు, ఒండ్రు నేలలు, అధిక చౌడు నేలలు, నీరు బాగా ఇంకిపోయే రేగడి నేలలు అనుకూలమని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో తైవాన్ రెడ్‌లేడీ రకం వాణిజ్యపరంగా సాగు చేస్తున్నారని వివరించారు. ఎకరాకు 200 గ్రాముల విత్తనాలు సరిపోతాయన్నారు. బొప్పాయికి రింగ పద్ధతిలో నీటిని పారించాలన్నారు. రైతులకు ఇంకా వీలుంటే మల్చింగ్‌ను ఉపయోగించుకుని సాగు చేస్తే చాలా మంచిదని సూచించారు. ఈ అవగాహన సదస్సులో ప్రిన్సిపాల్ అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల సంక్షేమం కోసం పాటుపడాలి



పోస్టల్ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : పోస్టల్ ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల సంఘం కడప డివిజన్ కార్యదర్శి ఎన్ఎస్ ప్రసాద్ సూచించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక పోస్టల్ ప్రధాన కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ఆందోళనలు చేపట్టినా, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం పోస్టల్ శాఖలో ఖాళీగా ఉన్న వివిధ ఖాళీల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఏడవ వేతన సవరణ ప్రకారం వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల సంఘం ఉద్యోగులు రవికాంత్, వీరబ్రహ్మం, కేవీ సుబ్రమణ్యం, మునాఫ్, జీసీ రెడ్డెయ్య, పుష్పలత రెడ్డి, సుమతి, శ్యామలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

కడప ఎడ్యుకేషన్ : ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 1కి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. రేషనలైజేషన్, అప్‌గ్రేడేషన్, బదిలీలు పూర్తయిన తర్వాత డీఈఓ కార్యాలయం నుంచి అందిన క్యాడర్ స్ట్రెంగ్త్ మేరకు జిల్లాలోని అన్ని ఉప ఖజానా కార్యాలయాలకు పంపి ఒకటి నాటికి జిల్లా అంతటా వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ రమణను కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇలియాస్‌బాషా, ఆర్థిక కార్యదర్శి బాల గంగిరెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు వినాయక చవితి వేడుకలు

కడప ఎడ్యుకేషన్: నగరంలోని పలు పాఠశాలల్లో బుధవారం ముందస్తు వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు కూడా చేశారు. ఇందులో భాగంగా నాగార్జున మోడల్ స్కూల్లో, కేశవరెడ్డి, నారాయణ, లిటిల్‌ప్లే స్కూల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మోడల్ స్కూల్ కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి, కేశవరెడ్డి పాఠశాల ఏజీఎం రమణయ్య, ప్రిన్సిపాల్ వందన, నారాయణ స్కూల్ డీన్ సురేంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ రేణుకాదేవి, లిటిల్‌ప్లే స్కూల్ డైరెక్టర్ నమిత విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

మేయర్, ఎమ్మెల్యే ఘన నివాళి

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 25వ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి శివకేశవ సోదరి శ్రీదేవి మృతదేహానికి మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే అంజద్‌బాషా బుధవారం ఘన నివాళి అర్పించారు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. ఈ సందర్భంగా వారు ఆమె కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో 35వ డివిజన్ కార్పొరేటర్ షంషీర్‌బాషా, వైఎస్సార్ సీపీ నాయకుడు షఫీ పాల్గొన్నారు.

నజీర్ అహ్మద్ హయాంలోనే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : డీసీసీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ హయాంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎం దౌల పేర్కొన్నారు. నగరంలోని ఇందిరా భవన్‌లో బుధవారం డీసీసీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్‌ను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నజీర్ అహ్మద్ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్న సమయంలో అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సుంకేసుల బాదుల్లా, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న ఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రరెడ్డి

కడప ఎడ్యుకేషన్ : వెనుకబాటుతనానికి గురైన రాయలసీమపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమ్మిరెడ్డి నాగేంద్రరెడ్డి పేర్కొన్నారు. నగర శివార్లలోని బాలాజీ ఎంబీఏ కళాశాలలో బుధవారం విద్యార్థులకు 'రాయలసీమ అభివృద్ధి– పాలకుల నిర్లక్ష్యం' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1937 శ్రీబాగ్ ఒప్పందం నుంచి విభజన చట్టంలోని అంశాలు ప్రస్తుత పాలకుల అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ వివక్ష చూపుతున్నారన్నారు. రాయలసీమకు రావాల్సిన తాగు, సాగునీరు, నికర జలాలు కేటాయించకుండా అన్యాయం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టిసీమ, పోలవరం ద్వారా రాయలసీమకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు లక్ష్మీ, సంపత్‌కుమార్, నరసింహ, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
వైఎస్ఆర్ జిల్లా | గురువారం |
ఆగస్టు | 24 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్ట్ నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరి 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమినియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

నెల్లూరు జిల్లా | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each-person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

IBPS RRB Special Reasoning

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers. Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question

2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.

3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.

4) If the data in both the statements I and II together are not sufficient to answer the question

5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression '$A < C \geq B = D \leq E$' is definitely true?
1) $A \leq D$ 2) $E = C$ 3) $D > C$
4) $E < B$ 5) None

24. In which of the following expressions will the expression '$L > P$' be definitely false?
1) $L > M \geq N = P$
2) $P = N \geq L > M$
3) $P \leq M \leq N < L$
4) $L > M = N \geq P$
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that '$V > Z$' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; $P = N \geq L > M$. Hence, $P > L$ is definitely true and $L > P$ is definitely false.

25) 4; $V > W \geq X > Z$. Hence, $V > Z$

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాల లోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



31 నుంచి కడప రాయుని
పవిత్రోత్సవాలు



కడప కల్చరల్ : దేవునికడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి, జమ్మలమడుగు నారాపురస్వామి ఆలయాల్లో ఈనెల 31 నుంచి సెప్టెంబరు 6వ తేదీ వరకు పవిత్రోత్సవాలను నిర్వహించనున్నట్లు తిరుమల–తిరుపతి దేవస్థానాల ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని జమ్మలమడుగులోగల శ్రీ నారాపుర వెంకటేశ్వరస్వామి ఆలయంలో సెప్టెంబరు 1 నుంచి 3 వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 31న అంకురార్పణతో ఉత్సవాలను ప్రారంభిస్తారని, సెప్టెంబరు 1న పవిత్ర ప్రతిష్ట, 2న పవిత్ర సమర్పణ, 3న మహా పూర్ణాహుతి నిర్వహిస్తామని, ఆరోజు రాత్రి స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు. దేవునికడప ఆలయంలో సెప్టెంబరు 3 నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతాయని, ఆరోజు సాయంత్రం విశ్వక్సేన పూజ, అంకురార్పణతో ప్రారంభిస్తామన్నారు. సెప్టెంబరు 4న పవిత్ర ప్రతిష్ట, 5న పవిత్ర సమర్పణ, 6న మహాపూర్ణాహుతి, పవిత్ర వితరణ, వీధి ఉత్సవం ఉంటాయన్నారు. ఇందులో భాగంగా టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భక్తి సంగీతం, హరికథాగానం దాస సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

ఉచితంగా దేవునికడప ఆలయ చరిత్ర పుస్తకం

కడప కల్చరల్ : తిరుమలకు తొలిగడపగా భావిస్తున్న దేవునికడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ సంగ్రహ చరిత్ర పుస్తకాన్ని శ్రీవారి భక్తులకు ఉచితంగా అందజేయనున్నామని కడప నగరానికి చెందిన రచయిత్రి రాజు భద్రావతి తెలిపారు. పాఠకులు తమ చిరునామాకు ఉత్తరం రాస్తే పోస్టు ద్వారా పుస్తకాన్ని వారికి పంపగలమని ఆమె వివరించారు. పుస్తకం కావాలనుకున్న వారు రాజు భద్రావతి, కేరాఫ్ రాజు నారాయణరెడ్డి, 4/373, కోటిరెడ్డివీధి, కడప అనే చిరునామాకు ఉత్తరం రాయాలన్నారు. ఆసక్తిగల వారు 91543 23326, 94409 95081 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

ఆటలు జీవితానికి బాటలు

- చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వాలి
- మైదానాల అభివృద్ధికి సహకరిస్తాం
- జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు




హాజరైన వ్యాయామ ఉపాధ్యాయులు (ఇన్‌సెట్) మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు

కడప స్పోర్ట్స్ :

ఆటలు జీవితానికి బాటలు వేస్తాయని జిల్లా కలెక్టర్ టి.బాబూరావు నాయుడు పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణస్థాయి నుంచి క్రీడలను అభివృద్ధి చేసేందుకు పైకా, ఖేలోఇండియా వంటి కార్యక్రమాలు ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. చదువుతో పాటు విద్యార్థులకు క్రీడల పట్ల దృష్టిసారించాలని.. తల్లిదండ్రులు సైతం ర్యాంకుల గోల పక్కన పెట్టి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ర్యాంకుల గోల ఎక్కువడంతో పాటు మానసిక స్థిరత్వం తగ్గి చిన్నవయసులోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. పాఠశాలల్లో ఖచ్చితంగా వ్యాయామవిద్యను అమలుచేయాలని.. దీనిపై యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేయాలని విద్యాశాఖను ఆదేశించారు. పరిజ్ఞానం కలిగిన వ్యాయామ ఉపాధ్యాయుడు చక్కటి క్రీడాకారులను తయారుచేయగలడన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వ్యాయామ ఉపాధ్యాయులు చక్కటి అంకితభావం, పట్టుదల కలిగినవారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడల్లో అగ్రస్థానంలో నిలపడంలో వ్యాయామ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. డీఈఓ పి. శైలజ మాట్లాడుతూ పాఠశాలల్లో వ్యాయామవిద్య ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని సూచించారు. అనంతరం ఆర్ఐపీఈ నుంచి ఏపీ ఐపీగా పదోన్నతి పొందిన జి.భానుమూర్తిరాజును నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అనంతరం 2016–17 విద్యాసంవత్సరంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు జోన్‌ల వారీగా క్రీడా ప్రతిభా అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో డీవైఈఓలు వి. నాగమునిరెడ్డి, జిలానీ బాషా, ఏపీ వ్యాయామ విద్య స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రవీంద్ర, రీజినల్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎ.మురళీకృష్ణ, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.వి.వి. ప్రసాద్‌రెడ్డి, ఏపీ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.ఎ. సునీల్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్‌కిరణ్, ఏపీ పీఈఅండ్ ఎస్ఏ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌యాదవ్, అథ్లెటిక్ అసోసియేషన్ పూర్వపు కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండర్–16 క్రికెట్ పోటీల్లో బౌలర్ల హవా..!

కడప స్పోర్ట్స్ : కడప నగరంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల అండర్–16 క్రికెట్ పోటీల్లో బౌలర్ల హవా కొనసాగుతోంది. వైఎస్ రాజారెడ్డి–ఏసీఏ క్రికెట్ మైదానంలో కృష్ణా, తూర్పుగోదావరి జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన తూర్పుగోదావరి జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు 57.1 ఓవర్లలో 123 పరుగులకే ఆలౌట్ అయింది. జట్టులోని సుభాని 32 పరుగులు, కృష్ణసుభాష్ 31 పరుగులు చేశారు. తూర్పుగోదావరి బౌలర్లు సూర్యచైతన్య 4 వికెట్లు, అచ్యుతవర్మ 4 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తూర్పుగోదావరి జట్టు తొలి రోజు ఆట ముగిసే సమయానికి 33 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 55 పరుగులు చేసింది. కృష్ణా బౌలర్ శ్రీచక్ర 2 వికెట్లు తీశాడు. దీంతో తొలిరోజు ఆట ముగిసింది.

విశాఖ జోరు: కేఎస్ఆర్ఎం క్రీడామైదానంలో విశాఖపట్టణం, చిత్తూరు జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన విశాఖ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. 101 ఓవర్లలో 292 పరుగులు చేసి ఆలౌట్ అయింది. జట్టులోని నితీష్‌కుమార్‌రెడ్డి 124 పరుగులు, హేమంత్‌రెడ్డి 66 పరుగులు, రాహుల్‌కుమార్ 54 పరుగులు చేశారు. చిత్తూరు బౌలర్లు దీపక్‌రామనుజ 6 వికెట్లు, లిఖిత్‌కుమార్ 3 వికెట్లు తీశారు. దీంతో తొలిరోజు ఆట ముగిసింది.

పశ్చిమగోదావరి 181 ఆలౌట్: కేఓఆర్ఎం మైదానంలో పశ్చిమగోదావరి, నెల్లూరు జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన నెల్లూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమగోదావరి జట్టు 79.5 ఓవర్లలో 181 పరుగులు చేసి ఆలౌట్ అయింది. జట్టులోని కేఎస్ఎన్ రాజు 42 పరుగులు, సత్యదేవ్ 23 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లు ఫర్హత్‌ఖాద్రి 3, ప్రసాద్ 2, అజిత్‌బాబు 2, తౌషిఫ్ అహ్మద్ 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు తొలిరోజు ఆటముగిసే సమయానికి 14 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 29 పరుగులు చేసింది. జట్టులోని రోషన్‌పవన్‌కుమార్ 17 పరుగులతో క్రీజులో ఉన్నారు. పశ్చిమగోదావరి బౌలర్ ప్రసాద్ 2 వికెట్లు తీశాడు. దీంతో తొలిరోజు ఆట ముగిసింది.



తలపడుతున్న తూర్పుగోదావరి-కృష్ణాజట్లు

ఆదర్శం... రిమ్స్‌లోనే వైద్యుని సతీమణికి ప్రసవం

కడప అర్బన్ : కడప రిమ్స్‌లో బ్లడ్‌బ్యాంకు మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎస్.గురువయ్య తన సతీమణి రెడ్డితులసికి రిమ్స్‌లోనే గైనకాలజీ విభాగంలో ప్రసవం చేయించి ఆదర్శంగా నిలిచారు. గురువయ్య సతీమణి రెడ్డితులసి ఇంజినీరింగ్ విద్య అభ్యసించారు. ఆమె ప్రైవేటుగా వైద్య సేవలు పొందే ఆర్థిక స్థోమత ఉండి కూడా ఇక్కడ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ లక్ష్మి సుశీల, డాక్టర్ రేఖారావు, డాక్టర్ కేశవచంద్రల పర్యవేక్షణలో సిజేరియన్ చేయించుకుని పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా ఆర్ఎంఓ డాక్టర్ జంగం వెంకటశివ గురువయ్యను, ఆయన సతీమణిని, చిన్నారిని పరిశీలించి అభినందించారు. అనేక మందికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.

గురువయ్య దంపతులను అభినందిస్తున్న రిమ్స్ ఆర్ఎంఓ



వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రతిభా అవార్డులు



ఎస్‌జీఎఫ్ బాలబాలికల విభాగంలో అవార్డు అందుకుంటున్న మున్సిపల్ హైస్కూల్ మెయిన్ వ్యాయామ ఉపాధ్యాయురాలు

కడప కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సర్వసభ్య సమావేశంలో 2016–17 విద్యాసంవత్సరంలో క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు జోన్‌ల వారీగా క్రీడా ప్రతిభా అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ బాబూరావు నాయుడు, ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, డీఈఓ శైలజ, ఏపీ వ్యాయామవిద్య తనిఖీ అధికారి జి. భానుమూర్తిరాజు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – కడప స్పోర్ట్స్



కవలకుంట్ల హైస్కూల్ పీఈటీ



పోరుమామిళ్ల హోలీరోజస్ పీఈటీ



నందిమండలం పీఈటీ



మంటపంపల్లి పీఈటీ



డీఏవీ హైస్కూల్ పీఈటీ



కందిమల్లాయపల్లె పీఈటీ



పీఆర్ హైస్కూల్ జమ్మలమడుగు పీఈటీ



కావేరి హైస్కూల్, ప్రొద్దుటూరు పీఈటీ



అగడూరు పీఈటీ



పులివెందుల రిషీ విద్యానికేతన్ పీఈటీ



కొండాపురం పీఈటీ



ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్, సంజీవపురం పీఈటీ



టి. సుండుపల్లి పీఈటీ



వీరబల్లి పీఈటీ



మైదుకూరు పీఈటీ



చిట్వేలి పీఈటీ



యర్రగుంట్ల పీడీ



బయనపల్లె పీఈటీ

మట్టివినాయకా..
పర్యావరణ పరిరక్షకా..!

మిస్టర్ వీ ఆధ్వర్యంలో ఏటా మట్టి విగ్రహాల పంపిణీ

కడప ఎడ్యుకేషన్ : మట్టి గణపతిని పూజిద్దాం.. మనిషి మనుగడను కాపాడుకుందాం అంటూ ఏటా వినాయక చవితికి కడప శంకరాపురంలోని మిస్టర్ వీ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో అధినేత భాలస్కర్‌వర్మ చేతుల మీదుగా మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్నారు. గత 5 ఏళ్ల నుంచి ఈ మహాయజ్ఞానికి నడుం బిగించి న ఆయన ఏటా 1116 విగ్రహాలను ఉచి తంగా అందజేస్తూ పర్యావరణ ప్రేమికుడిగా రాణిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఈనెల 24వ తేదీ గురువారం కడప శంకరాపురంలోని మిస్టర్ వి ఇన్‌స్టిట్యూట్ వద్ద 1116 విగ్రహాలను పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి గోకవరపు శ్రీనివాస్ హాజరు కానున్నారు.



పంపిణీకి సిద్ధమైన మట్టి విగ్రహాలు

పర్యావరణాన్ని కాపాడాలనే



పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఐదేళ్ల నుంచి ఏటా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నా. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాలను వాడవద్దని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా. ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన విగ్రహాలనే వాడాలి.

– భాస్కర్‌వర్మ, మిస్టర్ వి ఇన్‌స్టిట్యూట్ అధినేత

చిట్టి చేతుల్లో మట్టి గణపతి

నేడు పంపిణీకి ఏర్పాట్లు



వినాయకుడి బొమ్మలకు రంగులు అద్దుతున్న చిన్నారులు



వారంతా పాఠశాల విద్యార్థులు. వినాయక చవితి పండుగంటే వారు ఎంతో ఆనందపడతారు. పండుగ సందర్భంగా ప్రసార మాధ్యమాలు మట్టి గణపతినే వాడాలని చెబుతుండడంతో వాటి వల్ల ప్రయోజనం ఏంటని ఉపాధ్యాయులను అడిగారు. పీఓపీ విగ్రహాల వల్ల కలిగే దుష్పరిణామాలను తెలుసుకున్నారు. తమవంతుగా మట్టి గణపతులనే వాడేలా ఓ చిన్ని ప్రయత్నం చేశారు. అందమైన, రంగురంగుల బొజ్జ గణపయ్యలను చూసుకుని మురిసిపోతున్నారు.

మీల్ మేకర్ గణపతి



తుది దశలో శయన గణపతి బంగారు విగ్రహం (ఇన్‌సెట్) కెడిపి వంకదారి రాము

కడప కల్చరల్ : కడప నగరానికి చెందిన వంకదార రాము ఈ సంవత్సరం వినాయక చవితి కోసం ప్రత్యేకంగా శ్రీ అనంత పద్మనాభస్వామి రూపంతో శయన గణపతిగా మీల్ మేకర్లతో బంగారు గణపతిని రూపొందించారు. ఆయన తన బృందంతో ప్రతి సంవత్సరం ఓ కొత్త పద్ధతిలో గణపతిని రూపొందిస్తారు. ఈ సంవత్సరం ప్రత్యేకతగా ఎనిమిది అడుగుల ఎత్తు, 15 అడుగుల వెడల్పుతో విగ్రహాన్ని రూపొందించారు. తమ బృందంలోని గురు ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని మూడు నెలల నుంచి తయారు చేస్తున్నామన్నారు. దీనికి వంద కిలోల మీల్ మేకర్, 60 కిలోల మైదా, 140 కిలోల పేపర్, 80 కట్టల వెదురు కర్రలు అప్పగించామన్నారు. మీల్ మేకర్లకు బంగారు వాటర్ కలర్ వేయడంతో అది బంగారు విగ్రహంలాగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఆ విగ్రహం తుది మెరుగులు దిద్దుకుంటోంది. గురువారం రాత్రి విగ్రహానికి అలంకారం చేస్తామని రాము తెలిపారు. విగ్రహం ఏర్పాటు చేసే పందిరిని పూర్తిగా డూప్లికేట్ నోట్లతో అలంకరిస్తామన్నారు.

కడప కల్చరల్ :

కడప నగరం విజయ ఫౌండేషన్ నిర్వాహకులు సంధ్య, దుర్గల ఆధ్వర్యంలో ఆర్తీ ఇంగ్లీషు మీడియం హైస్కూలు చిన్నారులు మూడు రోజులుగా మట్టి వినాయకుని విగ్రహాలకు ఆకర్శణీయమైన రంగులు అద్దడంలో బిజీ అయ్యారు. ప్రిన్సిపల్ న్యాన్సి ఆధ్వర్యంలో సమీప గ్రామాల నుంచి 500 మట్టి విగ్రహాలను సేకరించారు. తాము డ్రాయింగ్‌కోసం ఉపయోగించే వాటర్ కలర్స్‌తోపాటు పసుపు, కుంకుమలను ఆ విగ్రహాలకు అలంకరించారు. విగ్రహాలన్నీ చూడముచ్చటగా తయారు కావడంతో వారి ఆనందానికి అంతులేదు. వాటిని గురువారం ఉదయం నుంచి అధికారులు, నగర ప్రముఖులు, మధ్యతరగతి ప్రజలు, పేదలకు అందజేయనున్నారు.




వినాయక విగ్రహాలతో చిన్నారులు

పర్యావరణ పరిరక్షణ కోసం



పీఓపీ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని మా విద్యార్థులకు చెప్పాం. మట్టి విగ్రహాలే వాడాలని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వారు సంతోషంగా ముందుకు వచ్చారు. అందుకే ఈ ప్రయత్నం. – న్యాన్సి, ప్రిన్సిపల్, ఆర్తీ ఇంగ్లీషు మీడియం హైస్కూలు

మట్టి విగ్రహాలే మేలు



పండుగకు అందరూ మట్టి విగ్రహాలను వాడాలి. పర్యావరణానికి హాని కలగకుండా పండుగ నిర్వహించుకోవాలి. మట్టి విగ్రహాలు వాడడమే మన సంప్రదాయమని ఉపాధ్యాయులు చెప్పారు. – ఎం.చైతన్య, 8వ తరగతి

వాతావరణం చెడకూడదు



పలు కారణాల వల్ల వాతావరణం కలుషితమవుతోందని, పీఓపీ విగ్రహాల వల్ల కూడా పర్యావరణం పాడవుతోందని మా ఉపాధ్యాయులు, పెద్దలు చెప్పారు. అందుకే మట్టి విగ్రహాల గురించి ప్రచారం చేయనున్నాం. – ఎ.రేష్మా, 10వ తరగతి

కడపలో తొలి విఘ్న నాథుడు

కడప కల్చరల్ : కడప నగరంలో ఎన్నో దేవాలయాలు ఉన్నాయి. వాటిలో కొన్ని ప్రత్యేకించి గణపతి ఆలయాలు కూడా ఉన్నాయి. వాటిలో తొలి ఆలయం ఎక్కడుందో నగర వాసుల్లో చాలామందికి తెలియదు. శుక్రవారం వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో నగరంలో తొలి గణపతి ఆలయం, ఓ వీధికి గణపతి పేరున్న వైనం గురించి వివరాలు..

కడప నగరంలోని బెల్లమండివీధి మధ్యలోని మూడు రోడ్ల కూడలిలో వినాయకస్వామి ఆలయం ఉంది. స్థానికులే కాకుండా కడప నగరం నలుమూలల నుంచి ఈ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు విశేష సంఖ్యలో వస్తుంటారు. 1983లో స్థానిక భక్తుల ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం ప్రారంభమైంది. 1984లో ఆలయంలో స్వామి ప్రతిష్ట జరిగింది. దీంతో కడప నగరంలో తొలి వినాయకస్వామి ఆలయంగా విశిష్ట స్థానం సాధించింది.

వినాయకనగర్

నగర శివార్లలోని అల్మాస్‌పేట బ్రిడ్జి దాటిన వెంటనే వచ్చే కూడలిని వినాయక నగర్ సర్కిల్‌గా పేరుంది. ఆ ప్రాంతంలో రోడ్డు విస్తరించిన కొత్తలో తరచూ ప్రమాదాలు జరిగేవి. అక్కడ దేవుడి విగ్రహం ఏర్పాటు చేస్తే తప్ప ప్రమాదాలు తగ్గవని కొందరు భక్తులు నిర్ణయించారు. ఏ దేవుడి విగ్రహం పెట్టాలన్న సమస్య వచ్చినప్పుడు ఆది దేవుడు, విఘ్నాలు రాకుండా చూసే వినాయకుడి ఆలయం కట్టాలని నిర్ణయించుకున్నారు. ఆ వెంటనే అక్కడి డివైడర్ సర్కిల్‌లో చిన్న మందిరాన్ని ఏర్పాటు చేసి ఓ రాతి బండపై వినాయకుడి బొమ్మను చిత్రించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి ఆ సెంటర్‌ను వినాయక నగర్ సర్కిల్‌గా పేర్కొంటున్నారు.



వినాయకస్వామి ఆలయం

వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారా.. అయితే ఇవి పాటించాలి..



సింహాద్రిపురం : వినాయక చవితిని పురస్కరించుకుని వాడవాడలా విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ఆయా ఉత్సవ కమిటీలు సన్నాహాలు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ముందు ప్రతి ఒక్కరూ కొన్ని నియమాలు పాటించాల్సి ఉంది. అవేమిటో తెలుసుకుందాం..

- వినాయక ప్రతిమలు ఏర్పాటు చేయాలంటే నిర్వాహకులు ముందుగా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులను పూరించి ఎక్కడైతే అనుమతి కోరతారో అక్కడే నిలపాలి.
- గణేష్ ప్రతిమల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, మైకు వినియోగం నిమిత్తం సంబంధిత డీఎస్పీ అనుమతి తప్పనిసరి.
- ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలు, ప్రతిమలు ఏర్పాటు చేసుకోవాలి. గాలి, వర్షాలకు మంటపాలు కూలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన వైరును వినియోగించాలి.
- భక్తి భావనకు విరుద్ధమైన మద్యం, జూదం, రికార్డింగ్ డ్యాన్సులు తదితర కార్యకలాపాలు మండప పరిసరాలలో చేపట్టరాదు. రాజకీయ ప్రసంగాలకు తావు ఇవ్వరాదు. వ్యక్తులు సమూహాలను రెచ్చగొట్టేలా వ్యవహరించరాదు.
- భారీ మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా రికార్డింగ్ సదుపాయం ఉన్న సీసీ కెమెరాలను, ఎంట్రీ, పార్కింగ్ స్థలాల్లో అమర్చుకోవాలి.
- బలవంతంగా నిధులు, చందాలు సేకరించరాదు. టపాసులు తదితర పేలుడు వస్తువులు వినియోగించరాదు.
- విద్యుత్ సరఫరా విషయంలో ఆ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా ఉండాలి.
- మండపాల వద్ద ప్రతిమల ఏర్పాటు మొదలు నిమజ్జనం వరకు 24గంటలు సేవలందించేందుకు ముగ్గురు వలంటీర్లను నియమించుకోవాలి. మండప పరిసరాలలో ఏదైనా అవాంఛనీయ సంఘటన తలెత్తే అవకాశం ఉందని భావిస్తే వెంటనే 100 నెంబర్లకు సమాచారం అందించాలి.
- అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తుగా నీరు, ఇసుకతో నింపిన బక్కెట్లను అందుబాటులో ఉంచుకోవాలి.
- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బాక్స్ తరహా స్పీకర్లనే మండపాల్లో ఏర్పాటు చేసుకోవాలి. ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ సిస్టం వాడాలి. భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలి.

కలెక్టర్ గారూ.. కరుణించరూ..!

- పాఠశాలకు వెళ్లాలంటే అష్టకష్టాలు పడుతున్నాం
- గులకరాళ్ల మధ్య అగచాట్లు తప్పడం లేదు
- కలెక్టర్‌తో పాటు ఆర్‌జేడీ, డీఈఓ, గిరిజన సంక్షేమాధికారులకు విద్యార్థుల వినతి



గులకరాళ్ల మధ్య సైకిళ్లను తోసుకుంటూ వస్తున్న విద్యార్థులు

సాక్షి, కడప : మహారాజశ్రీ గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు గారికి... పాఠశాల విద్య ఆర్‌జేడీ, డీఈఓ, గిరిజన సంక్షేమశాఖాధికారికి కడప నగర పరిధిలోని మగ్దూం సాహెబ్ కొట్టాలు (ఎంఎస్ కొట్టాలు)కు చెందిన విద్యార్థులమైన మేము నమస్కరించి రాసుకున్న విన్నపం...

అయ్యా..! కడప నగరానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో మా గ్రామం ఉంది. ఇక్కడ 100 కుటుంబాల వారు నివసిస్తున్నారు. ఇక్కడి జనమంతా గిరిజన సామాజిక వర్గానికి చెందిన వారే. మా పెద్దలు కూలీనాలీ చేసుకుంటూ మమ్మల్ని చదివిస్తున్నారు. మా గ్రామంలో 6 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులం 18 మంది ఉన్నాము. మాకు ఇటీవల బాసట స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఉచితంగా సైకిళ్లు ఇచ్చారు. వారి పుణ్యమా అని ప్రతిరోజు దేవుని కడప జిల్లా పరిషత్ హైస్కూలుకు వెళ్లి వస్తున్నాం. మేము వెళ్లే దారిలో కొద్దిదూరం మెటల్ రోడ్డు బాగున్నా... ఆ తర్వాత అంతా గులకరాళ్లే.. సైకిళ్లు ముందుకు కదలవు. సైకిళ్లు దిగి నడుచుకుంటూ వెళ్దామంటే ఆ గులక రాళ్లలో నడవ లేక కింద పడి గాయపడుతున్నాం. అధికారులు స్పందించి కనీసం సిమెంటు రోడ్డునో, తారురోడ్డునో వేసి మేము ఇబ్బంది పడకుండా చూడాలని కోరుతున్నాం. మీరు స్పందించి మాకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం.

ఇట్లు
విద్యార్థులు, మగ్దూం సాహెబ్ కొట్టాలు గ్రామం, కడప